






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 23, జూలై, 2025






## పాడి పంటలను ప్రోత్సహించేందుకు

# పటిష్ట చర్యలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- విజయ డైరీకు నీటిసరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- విజయ డైరీ ఆధునీకరణ ప్రణాళికలు రూపొందించాలి
- ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి, 15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, సూర్య బ్యూరో జూలై -22 : పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

2వ పేజీలో...



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# పేదవాడికి ఏ సమస్య రాకూడదు

- లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)- రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఒకవేళ తిరస్కరణకు గురైతే దానికి గల కారణాలను పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. ఐదు రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.

2వ పేజీలో...




## మహిళల ఆర్థిక అభివృద్ధికి

# ప్రభుత్వం కృషి చేస్తుంది

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) - మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్సును వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వివరాలు 2 లో..





## మండల పరిషత్ కార్యాలయమా!

# పార్కింగ్ స్థలమా..?

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : ఇది మండల పరిషత్ కార్యాలయమా లేదా పార్కింగ్ స్థలమా అంటూ ప్రజలు నిస్సిగా చూస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ కార్యాలయానికి పదుల సంఖ్యలో వస్తుంటారు.ఈ నేపథ్యంలో మంగళవారం రోజు కూడా  సమస్యలను విన్నవించుకోటానికి  వచ్చిన ప్రజలకు లోపలికి పోకుండా పోర్టికో కింద వాహనాలు అడ్డంగా వుంచారు. లోపలి పోకుండా మొత్తల(ద్వారం) ముందు టూవీలర్ వాహనాలను విచ్చల విడిగా అడ్డంగా వుండటంతో నాన ఇబ్బందులు పడ్డారు.

2వ పేజీలో...



7లో

## విపత్తుల సహాయార్థం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విపత్తు నిర్వహణ కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్
- 3 షిఫ్టులలో పని చేసేందుకు సిబ్బంది కేటాయింపు
- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

# పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు





మొదటి పేజీ తరువాయి

విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షెన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాడి, పంట ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే మనం గ్రామాలు కళకళలాడుతున్నాయని, ప్రైవేట్ అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామని, ప్రతి రోజూ 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని అన్నారు. 10 ఎస్.ఎన్.ఎఫ్ వస్తే 85 రూపాయలు దేశంలో అధిక రేటు అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 50 వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా తల్లులకు, 50 వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. 20 వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పాత ప్లాంట్ కు నీటి సరఫరా చేయగలిగితే మెరుగ్గా పని చేస్తామని అన్నారు. అనంతరం మంత్రివర్యులు కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డిఓ నర్సింహరావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు

మొదటి పేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం మొదలు పెట్టని వారిని గుర్తించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ నిన్న నిర్మాణానికి అవసరమైన సిమెంటు, స్టీలు ధరలు నియంత్రించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దసలవారీగా డబ్బులు జమ అయ్యే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను హెచ్చరించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవ లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులు సహకారంతో విస్తృతంగా తాటి చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయమా! పార్కింగ్ స్థలమా..?

మొదటి పేజీ తరువాయి

మండలాభివృద్ధి అధికారి ఇటీవల ట్రాన్స్ఫర్ కావడంతో ఏ అధికారి కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కనీసం అటెండర్స్ కూడా నాకెందుకులే అన్నట్లు చూస్తున్నారు. పలు సమస్యలపై పిర్యాదు చేయాలనుకున్న ప్రజలు ఇది మండల పరిషత్ కార్యాలయమా లేదా పార్కింగ్ స్థలమా అంటూ ఆనోటా ఈనోటా చెప్పుకున్నారు. ఇకనైనా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది




మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు, చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి 10 వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగ పరచు కోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. మహిళల శక్తినిగుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మరియు పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాల లో 29,801 సంఘ సభ్యులు ఉండగా, బ్యాంకు లింకేజ్: ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు రూ 18 కోట్ల 27 లక్షలు, వడ్డీ లేని రుణాలు 2100 స్వయం సహాయ సంఘాలకు రూ 2 కోట్ల 36 లక్షలు, లోన్ బీమా ఈ పథకం ద్వారా 7కి రూ 5,లక్షల 90 వేల 448లు, ప్రమాద భీమా ఈ పథకం క్రింద 1కి రూ 10,లక్షలు, మహాలక్ష్మి పథకం ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు రూ 69,468 ల చెక్కులను శాసనసభ్యుని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వి.ఎస్ అచ్చుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శం

## సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ..



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు యోధుడు అమర జీవీ వి ఎస్ అచ్యుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అచ్యుతానందన్ సంతాప సభ జరిగింది. ముందుగా అచ్యుతానందన్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి సంయుక్తంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అచ్యుతానందంన్ చిన్ననాటి నుండి కమ్యూనిస్టు ఉద్యమాలలో పాల్గొని అంచలంచలుగా ఎదిగారని గుర్తు చేశారు. పోరాటాల వారసత్వానికి అచ్చుతానందం ఒక అద్భుతమైన చిహ్నమని కేరళ చరిత్రలు ఆయన జీవితం ఒక ముఖ్యమైన అధ్యాయమని అన్నారు. కేరళలో వామపక్ష కూటమిని ముందుకు నడిపే దానిలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అచ్యుతానందన్ గొప్ప పరిపాలన దక్షకుడని, ప్రజాసేవకుడని, ముఖ్యమంత్రిగా కేరళ ప్రజల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. సిపిఎం పార్టీ ఏర్పాటులో ఆయన కూడా ఉన్నారని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, ఉస్తేల జ్యోతి, ఎస్ భూపేంద్ర, అజయ్ కుమార్, రాఘవయ్య, కొలగాని రమేష్, కుంజ శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో అతిథి ఆధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాజనీతి శాస్త్రం (పొలిటికల్ సైన్స్)మరియు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో ఒక్కో పోస్టు ఖాళీలుగా ఉన్నాయని, పీజీ లో 55 శాతం (ఎస్ సి, ఎస్ టి అభ్యర్థులు 50శాతం) మార్కులు సాధించి ఉండాలని, నెట్ సెట్, పి హెచ్ డి వంటి అదనపు అర్హతలతో పాటుగా, బోధన అనుభవం కలిగిన వారికి మొదట ప్రాధాన్యత ఉంటుందని 26-07-2025 న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెం నందు నిర్వహించబడతాయని. అభ్యర్థులకు డెమో క్లాసులు తప్పనిసరి అని డెమో క్లాసులకి ప్రిపేర్ అయి రావాలని ఆసక్తి గల అభ్యర్థులు తమ అప్లికేషన్ ను కళాశాలలో 25-07-2025 సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ టి ప్రభాకర్ రావు సెల్..83280 57357ను సంప్రదించాలఅన్నారు.



# నేడు జరిగే తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా మహా సభను జయప్రదం చేయండి

**ప్రజా చైతన్యమే ప్రజానాట్య మండలి ధ్యేయం**

**ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- ఈ నెల 23 న పాల్వంచలో జరిగే తెలంగాణ ప్రజానాట్య మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3 వ మహా సభను జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు పిలుపిచ్చారు. మంగళవారం విశ్వేశవరావు, నిమ్మల రాంబాబుల అధ్యక్షతన జరిగిన పాల్వంచ ప్రజానాట్య మండలి నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండలరావు మంట్లాడుతూ 1943 వ సంఎము స్వాతంత్ర్యం రాకమందె ఐ.పి.టీ.ఏ- ఇండియన్స్ పీపుల్స్ థియేటర్స్ అసోషియేషన్ ఏర్పడి ప్రజల్లో దేశభక్తిని కలిగించి, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, ప్రజా నాట్య మండలి కృషి చేసిందన్నారు. రాష్ట్ర భజన అనంతరం తెలంగాణ ప్రజా నాట్యమండలిగా ఎన్నో పోరాటాలతో ప్రజల్లో చైతన్యం కలిగించిందన్నారు. పల్లెసుద్దులు, జానపద కళా రూపాలతో నేటికీ ప్రజల్లో పని చేస్తున్న కళాకారు లెందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా జరిగే భాద్రాద్రి జిల్లా మహా సభలను జయ ప్రదం చేయలన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ ప్రజా నాట్యమండలి పాల్వంచ డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా వీసంశెట్టి విశ్వేశ్వరరావును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేలోత్ కష్ణ, ఉపాధ్యాక్షులు రామదుగు రామాచారి, నరహరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నిమ్మల రాంబాబు, సహాయ కార్యదర్శులుగా అల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా భుక్యా బిక్కులాల్, కమిటి సభ్యులుగా శనిగరపు శ్రీనివాస్, కొత్తపల్లి రామారావు, పగిడిపల్లి సంజీవరావు, తాటి నాగరాజు, హెచ్.వెంకన్న, కోట సుందరం, గుగులోత్ చిట్టిబాబులను ఎన్నుకున్నారు.

# ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు

## ఆగస్టు 13 వరకు దరఖాస్తుల గడువు



ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)- డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ మరియు పీజీ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 13 తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చుననీ, డిగ్రీ, బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో చేరు విద్యార్థులు పలు సర్టిఫికెట్ల కోర్సులలో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్హతలు ఫీజు కోర్సులు తదితర వివరాలు ఆన్లైన్లో పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోగలరని కోరారు. పూర్తి వివరాలకు అధ్యయన కేంద్రం 137 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ఫోన్ నెంబర్ 73 82 929737 లో సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా సాహితీ దిగ్గజం దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- సాహితి దిగ్గజం దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. కవిగా, రచయితగా తన రచనలతో ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి, ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యులు అని అన్నారు. జయంతిని జూలై 22 అధికారికంగా నిర్వహించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని గుర్తు చేశారు.ఆ మహనీయుడి రచనలను, వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.నివాళులర్పించిన వారిలో 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శీను, డివిజికెఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ జబ్బార్ కడకంచి వీరస్వామి,సోషల్ మీడియా విభాగం మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్, 2 వార్డ్ మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి, ఇల్లందు పట్టణ యువజన నాయకులు సన రాజేష్,మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, ఎస్.కె చాంద్ పాషా, నెమలి నిఖిల్, వార రమేష్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, కోండ్రు రవి కాంత్, ఇల్లందు మండలం నాయకులు ములుగుండ్ల ఉపేందర్ రావు, భూకే కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు





**పాతకాలపు గిరిజనుల అలవాట్లు, ఆచారాలను, కట్టుబాట్లను చూసి సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థులు**

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ను అభినందించిన ఉపాధ్యాయులు...**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- గిరి పుత్రులు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు నేటితరం గిరిజన బాల,బాలికలకు తెలుసుకునే విధంగా ఐటీడీఏలో గిరిజన మ్యూజియంకు రూపకల్పన చేసినట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల 600మంది విద్యార్థుల తో 24 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల కళాఖండాలను పాతల నాటి నుండి వచ్చిన అలవాట్లు కట్టుబాట్లను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం గిరిజనుల సంప్రదాయాలు, కట్టుబాట్లు నేటి తరానికి గుర్తుండి పోయేలాగా ఏర్పాట్లు చేసిన ఐటీడీఏ పీవో బి రాహుల్ అభినందించారు. మ్యూజియంలో గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను తాను నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా చేసిన ఏర్పాట్లను నేటి తరం బాలలు చూసి మరింత బలోపేతం అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం, నాగేశ్వరరావు, చెన్నారావు, శివ ప్రసాద్, రమేష్, నరేందర్ మ్యూజియం నిర్వాహకులు మాధవి, చలపతిరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ఓ వరం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇందిరమ్మ రాజ్యంలో అన్నివర్గాలకు సమన్యాయం**

**రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం**




ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)- ఇల్లందు మండలంలో నిరుపేదలకు రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని సీఈఆర్ క్లబ్ నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఇల్లందు ఎమ్మార్వో కోట రవికుమార్ తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ నేపథ్యంలో ఇల్లందు మండలం, పట్టణంలోని వందమంది లబ్ధిదారులకు రూ.1,16,116 చొప్పున రూ.1.16కోట్ల పైచిలుకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కనకయ్య చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా నాలుగువేల నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య, మార్కెట్ ఛైర్మన్ రాంబాబులు మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలోనే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ఓ వరమని, నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందించడమే కల్యాణలక్ష్మి ధ్యేయమని వారు తెలిపారు. రేవంత్ సర్కార్ అనతికాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో దాదాపు హామీలను అమలుచేసి తమ మార్క్ చూపులించిందన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కీచక కేసీఆర్ అప్పులమయంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తు అన్నివర్గాలకు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తు జనరంజక పాలనను రేవంత్ రెడ్డి అందిస్తున్నారని వివరించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మార్వో రవికుమార్, డీటీ మహేష్, మార్కెట్ ఛైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ ఛైర్మన్ మంగీలాల్, డీసీసీ డైరెక్టర్లు జనగాం కోటేశ్వరరావు, నర్సన్న, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డీవీ, మండల పార్టీ అధ్యక్షుడు పులిసైదులు, మాజీ వైస్ ఎంపీపీ మండలరాము, నాయకులు సాంబమూర్తి, సురేందర్, చిల్ల శ్రీనివాసరావు, తాటి భిక్షం, ఆంజనేయులు, శారద, బొల్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీకి మాజీ జెడ్పిటిసి, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విష జ్వరాలుపల్లెలలో విజృంభిస్తున్నటువంటి తరుణంలో ప్రభుత్వం అధికారులు తక్షణమే పల్లెలపై దృష్టి కేంద్రీకరించి జిల్లా పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సరిపడా మందులను సరఫరా చేయాలని కోరారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికీ అప్పుడు ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీజనల్ వ్యాధులను అరికట్టుటకు ఏజెన్సీ గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క పిల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్, ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ గారు వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు. అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో పురుష సిబ్బందిని తొలగించాలి

**మహిళా ఉపాధ్యాయులను నియమించాలి**

**జీవో నెం. 1274 ను పటిష్టంగా అమలు చేయాలి**

**ఆర్ సి ఓ కి మెమోరాండం అందిస్తున్న ఆదివాసి మహిళా నేతలు**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** గురుకులాలలో పనిచేస్తున్న పురుష సిబ్బందిని తక్షణమే తొలగించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్ సీ ఓ కు ఆదివాసి మహిళా నాయకురాలు కంగాల రమణ కుమారితో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో పురుగుల అన్నం వండారనే వార్తలు రావడంతో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి సమస్య వెళ్లడంతో గిరిజన గురుకుల సమన్వయకర్తను విచారణ అధికారిగా నియమించారని, విచారణలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా పురుగుల అన్నం వండి పెట్టడం జరిగిందని అధికారిణి విచారణలో నిర్ధారణ కావడం వలన గురుకులాల సెక్రటరీ సీతలక్ష్మి వాళ్లని సస్పెండ్ చేయడం జరిగిందని ఆమె అన్నారు. కళాశాలలో పనిచేస్తున్న కొంతమంది మగ సిబ్బంది చేస్తున్న రాజకీయాల కారణంగా అమాయక గిరిజన విద్యార్థులు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే పిల్లలతో గత రెండు రోజులుగా ధర్నాలు చేపిస్తున్న వారిని గుర్తించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు గురుకులాలలో మగ సిబ్బంది పనిచేయకూడదని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా, జీ ఓ నెం1274 ను అమలు చేయకుండా దానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గతంలో కూడా అనేకమార్లు ఇట్టి విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన కార్యక్రమం అన్నారు. తక్షణమే గురుకులాలలో పని చేస్తున్న మగ సిబ్బందిని తీసివేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మహిళా సిబ్బందిని నియమించాలని, వందలాది మంది నిరుద్యోగ మహిళ యువత ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి ఆ మహిళలతో పోస్టులను భర్తీ చేయాలని, లేకపోతే ముఖ్యమంత్రి దృష్టికి, కమిషనర్ కు, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుకు వారే కట్టుకునే స్వేచ్ఛనివ్వాలి

**నిర్మాణానికి ఇచ్చే ఇసుక కూపన్లను లబ్ధిదారులకే ఇవ్వాలి**

**గుండాల మాజీ సర్పంచ్ కొమురం సీతారాములు డిమాండ్**

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నేరుగా లబ్ధిదారులు కట్టుకునేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్లను అధికారులు లబ్ధిదారుల కే నేరుగా అందజేయాలని గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను కాంట్రాక్టర్ కు ఇస్తే నాసిరకంగా కడుతున్నారని, ప్రభుత్వం ముగ్గులు పోసిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ముందుగానే లక్ష రూపాయలు బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరవాజు లెవెల్ కట్టిన వారికి రెండు లక్షలు మంజూరు చేసి, స్లాపుఅయిన తర్వాత మరో రెండు లక్షలు చెల్లించి మొత్తం రూ 5లక్షలు లబ్ధిదారులకు చెల్లించాలని కోరారు.



# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇసుక, గ్రావెల్ అందజేయాలి

**ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కానీ లబ్ధిదారులకు ఇసుక, గ్రావెల్ కోసం ఇబ్బందులు పడుతున్నారని అధిక ధరలు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుందని బడుగు బలహీన వర్గాలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గోదావరి నుండి ఇసుకను సీతారామ ప్రాజెక్టు కెనాల్ సంబంధించిన ట్రావెల్ ని తోలుకునే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి కమటం నరేష్, మారోజు కృష్ణమాచారి, యువజన నాయకుడు పర్వత నరేష్, ఇందిరమ్మ లబ్ధిదారులు చిన్నారి వీరభద్రం, ఉపేందర్, నరేష్ పసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉద్దీపకము పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని మైలారం పాఠశాల విద్యార్థులకు ఉద్దీపకము పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం పరిధిలోగల ప్రభుత్వం గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో విద్యా నభ్యసిస్తున్న,గిరిజనబాలబాలికలలో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, వారిలో సృజనాత్మకత, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ మార్గదర్శకత్వంలోఉద్దీపకము–2ను రూపొందించారన్నారు. ఈ పుస్తక రూపకల్పనలో పాలుపంచుకొని,తమ అనుభవాన్ని, ఆలోచనలను కలిపి వినూత్నంగా రూపొందించిన డి డి మణెమ్మ, ఏసీఎంవో రమేష్ పిఎంఆర్ సి సిబ్బందికి, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిల్లల బాషా నైపుణ్యం,అభివ్యక్తి సామర్థ్యం, పాఠశాల పఠనపు నైపుణ్యాల మెరుగుదల కోసం ఈ పుస్తకం ముఖ్యమైన సాధనంగానిలుస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్ కు దిక్సూచి అయ్యేలా ఉంటాయని, గ్రామీణ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇది గొప్ప సదవకాశంగా నిలుస్తుందని భావిస్తున్నామన్నారు. తమ పాఠశాల తరఫున ఐటిడి ఏ భద్రాచలం విద్యాశాఖాది కారులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోత్ కుమార్ రాజా పాల్గొన్నారు.

# పిల్లలు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి, భవాని**




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి బి.భవాని ప్రివెన్షన్ ఆఫ్ ర్యాగింగ్ మీనస్ అనే అంశంపై మంగళవారం లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు న్యాయ అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో జడ్జి బి,భవాని మాట్లాడుతూ సోషల్ మీడియాలో పనికిరాని చెత్త విషయాలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారు. విద్యార్థులు సోషల్ మీడియాలో మనిషికి తోడ్పడే చాలా విషయాలు ఉన్నవి వాటిని కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలనిఆమె సూచించారు. విద్యార్థిని,విద్యార్థులు ఎక్కువగా నష్టపోతున్నారు.పిల్లలని తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తుంటారని కనుక పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రులకు దేశానికి, మన రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు.ప్రేమ, చెడు వ్యసనాల వైపు వెళ్ళవద్దని సినిమాలు చూస్తే అందులో మంచి మాత్రమే వెన్నుకోవాలని చెడుకు దూరం ఉండాలని కేవలం తల్లిదండ్రులు మాత్రమే తమ పిల్లలకు హీరోలు అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ లేగ్లేడ్ కౌన్సిల్ శారద, భద్రాచలం పట్టణ ఎస్ ఐ బి, రామకృష్ణ, అడ్వకేట్ అంబేద్కర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్, కళాశాల సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

**-మంత్రులను,అధికారులను ఆహ్వానించిన ఐజెయు నేతలు**

**-సభకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులంతా తరలి రావాలని విజ్ఞప్తి**

ఖమ్మం (సూర్య బ్యూరో):



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె-ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో కోరారు.ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదిప్,జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సభకు వైరాలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంగళవారం వైరాలో శభరి గార్డెన్ లో సభవేధికను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ను కలిసి వారిరువురిని విశిష్ట అతిధులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా సమాచార ,పౌరసంబంధాల శాఖ అధికారి ఎండి గౌస్ అలీని కూడా అతిధిగా ఆహ్వానించామన్నారు.గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు,





సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టు లంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్ర`మంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్, జిల్లా నాయకులు మైస పాపారావు ,నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్,జనార్ధన చారి, కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ ,బుర్రి శ్రీనివాస్ ,వైరా ఆహ్వాన కమిటి అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి రాజారావు, ఎన్ టి వి శ్రీను,ఐ న్యూస్ రవి పాల్గొన్నారు.

# ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీకి బిజెపి సిద్ధం

**- నంబూరి రామలింగేశ్వరరావు. ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలో ఉన్న 20 జెడ్పిటిసి 288 ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ కసరత్తు ప్రారంభించిందని బలమైన అభ్యర్థులను అన్ని స్థానాలలో నిలిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికలలోనే కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో లోపాయికార ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తే మీ మండలాలలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను మీ వారికి కేటాయిస్తామని చీకటి ఒప్పందం కుదుర్చుకొని గెలుపును కొనుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఇంటికి మోడీ సంక్షేమ పథకాలు చేరాయని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా మంత్రులు కూడా మోడీ సంక్షేమ పథకాలు అనుభవిస్తున్నారని ప్రతి పల్లెలో సిసి రోడ్లు వీధి దీపాలు మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ రైతు వేదికలు స్మశాన వాటికలు ఆయుష్మాన్ భారత్ ముద్ర లోన్స్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేద వారికి చేరాయని ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీ నుంచి చాలామంది బిజెపిలో చేరి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయటానికి రాష్ట్ర పార్టీని సంప్రదిస్తున్నారని తెలియజేశారు.సత్తుపల్లి నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నంబూరి మాట్లాడారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు మండల అధ్యక్షుడు సాలి శివ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రెహమతుల్లా మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరస రాంబాబు యువ మోర్చా జిల్లా కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ పట్టణ కార్యదర్శి సీనియర్ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అర్హులు అందరికి రేషన్ కార్డ్స్ అందాలి

**- అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అద్వర్యంలో నూతన రేషన్ కార్డ్స్, భూ భారతి చట్టం కింద గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి అందిన పిర్యాదులు గురించి అర్ డి ఓ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి అందించనున్న నూతన రేషన్ కార్డ్స్ గురించి అధికారులు ద్వారా వివరాలు సేకరించటం జరిగింది.భూ భారతి చట్టం అమలు లో భాగంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి తీసుకున్న దరఖాస్తు ల వివరాలు మరియు ఆ దరఖాస్తు ల్లో ఎన్ని సమస్యలు పరిస్కారం జరిగాయి అని పెండింగ్ లో వున్న రికార్డ్స్, దరఖాస్తు లు గురించి రెవిన్యూ అధికారులతో ఎమ్మెల్యే చర్చించినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు, రేషన్ కార్డ్స్ అందాలి అని, రేషన్ కార్డ్స్ విషయం లో ఎటువంటి అవకతవకలు జరగా కూడదు అని అలా జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో అర్ డి ఓ , సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలం ఏం అర్ ఓ లు, డీ టీ ఓ లు, అర్ ఓ లు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లు కోసం మాట ఇచ్చి నిలుపుకున్నాం..

**- రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే పేదోళ్ల కలల సహకారం**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జూలై 22)సింగరేణి గ్రామంలో బీసీ కాలనీలో నివసిస్తున్న అతి పేద కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం. ఆపదలో ఉన్నబాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాట ఇచ్చి నిలుపు కున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) అన్నారు. మంగళవారం కారేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ని చేపట్టారు. కారేపల్లి బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు మూడేళ్ల కిందట కిడ్నీలు ఫెయిల్ కావటంతో మంచానికే పరిమితమై దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఇద్దరు ఆడపిల్లలు చదువులు కొనసాగించలేక, ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నాడు. కూలి నాలీ చేసుకుంటేనే పూటగడిచే దీనస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం వేధనకి గురైంది. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా సాయం అందించారు.ఇదే క్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి హక్కు పత్రాన్ని రాఘవులు భార్య రమాదేవి కి అందజేశారు. ఇచ్చిన మాట నిలుపుకున్న మేదరి టోనీని(వీర ప్రతాప,) గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ తాజుద్దీన్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# పెదలకు వరం సి. ఎమ్. ఆర్. యఫ్.



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

79మంది లబ్దిదారులకు మం జూరు అయినసీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనక య్య లబ్దిదారులకు. అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ.. అనారోగ్యాల బా రిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుంది అన్నారు. చెక్కు తీసుకున్న లబ్దిదారులు బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నెర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం ఇందిరమ్మఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది మన కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరడంలో కాస్త ఆలస్యం అవుతుంది. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే వారికి ప్రజలు ఆశీస్సులు అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చరల్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి. కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. పిఎసిఎస్ కామేపల్లి అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం. కొండా యి గూడెం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు సింగ్. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్. షేక్ పతే మహమ్మద్. మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్.మాజీ ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య. రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి. బీసీ సెల్

# వ్యవసాయ రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై 22)వ్యవసాయ సాగు రైతులకు ప్రభుత్వం అవసరమైన యూరియాను సరఫరా చేయాలని ఖమ్మం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్డులో ఆయన ఈ సందర్భంగా



మాట్లాడుతూ..పంటలు సాగు చేస్తున్న సమయంలో కొందరు దళారులు యూరియా కొరతను సృష్టిస్తున్నారని, వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, రైతులకు అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం పంటల కు అవసరమైన యూరియా లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆయన ఈసందర్భంగా వాపోయారు.రైతులు కూడా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశానుసారం పంటలపై ఎరువులను వాడుకోవాలని, ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఇరువులను వాడుకోవద్దని శ్రీనివాసరావు కోరారు.

# రాష్ట్ర మంత్రిని కలిసిన ఎఐసిసి నాయకులు

## - క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

## -ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 22 :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఎనోష్ కుమార్ రాష్ట్ర మంత్రివర్యులను కోరారు. అలవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గల మినిస్టర్స్ క్వార్టర్స్ లో క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ,సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ తన బృందంతో కలిసి వారికి మెమొరాండం అందజేశారు. ప్రధానంగా క్రైస్తవులు ఎదుం్కొంటున్న బరియల్ గ్రౌండ్,కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, బీసీసీ సర్టిఫికెట్ ఇవ్వాలని, నూతనంగా నిర్మించే చర్చలకు పర్మిషన్ ఇవ్వాలని, చర్చిలు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం కొరకు పండ్ ఇవ్వాలని ఏఐసిసి నాయకులు వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుపిసిఏ





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్ రాజు, ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎబినేజర్, ఎఐసిసి నాయకులు ఎం కేనడి రాజు,కే మేశక్ , కె రవి,జి జాన్, ఎం ఒనేసీము,యన్ సుందర్ రాజు పలువురు పాల్గొన్నారు.

# 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోని చేరిక

## -కాంగ్రెస్ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మంగళ వారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిలుపు మేరకు సిద్ధారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గోళ్లమూడి మధు బాబు, మట్టా చెన్నారావు, గోళ్లమూడి కృష్ణయ్య, కిన్నెర రాంబాబు ఆధ్వర్యంలో 100 మంది కి కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించినారు.కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారి వివరాలు కొండా వినయ్, గద్దెల రామకృష్ణ, తడికమల్ల ప్రసాద్, గద్దెల బాలకృష్ణ, గోళ్లమూడి నరసింహా రావు మరియు సిద్దారం గ్రామం నుండి మొత్తం 100 మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల ,పొంగులేటి మరియు ఇతర క్యాబినెట్ మంత్రివర్యులు ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర%శీ% లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజమైన పేద ప్రజలకు అందుతున్న తరుణం లో మరియు సత్తుపల్లి నియోజకవర్గం మరి ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న అభివృద్ధి కి మేచ్చి కాంగ్రెస్ పార్టీ లోకి ఈ సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని మేము ఈ నియోజకవర్గ ప్రజలకు





ఎల్లప్పుడూ తోడుగా నీడగా ఉంటామని ఈ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఇంకా తీర్చిదిది అభివృద్ధి పదం లో నడిపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, కమల్ పాషా, సిద్దారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలంలో నీలాద్రిలో కొలువైయున్న శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయంలో నీలాద్రి విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం ఆషాఢమాసం కృష్ణపక్షం ద్వాదశి తిథి మంగళవారం సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం అష్టోత్తరం అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించిన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రజనీకుమారి తెలియజేశారు. భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**మధిర సూర్య మేజర్ న్యూస్**





మధిర పట్టణంలో సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ నందు గల ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుప్పాల భాగ్యలక్ష్మి, పుట్టిన రోజు సందర్భంగా ఆమె సోదరుడి సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిన్ని భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పుప్పాల భాగ్యలక్ష్మి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సదస్సులో పాల్గొన్న పసుమర్తి



**కల్లూరు జులై22(సూర్య న్యూస్):**

హైదరాబాద్ లో కర్మాన్ ఘాట్ లక్ష్మీ కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల మన ఆర్యవైశ్యులు పోటీచేసిన స్థానాల్లో మన ఆర్యవైశ్యులు మద్దతు పలికి ఏకపక్షంగా గెలిపించి మన ఐక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన సింగరేణి మండల..ఏవో అశోక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 22) సింగరేణి మండలంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ మంగళవారం తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్,రిజిస్టర్లను తనిఖీలు చేశారు.ఎరువుల స్టాక్ బోర్డును రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు.నిల్వ ఉన్న ఎరువులను స్టాక్ బోర్డు లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ స్టాకు బోర్డు కనిపించే విధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎరువు లైసెన్సులలో ఓ ఫామ్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.ఎరువుల స్టాకు పివోఎస్ మిషిన్ల కు, స్టాక్ బుక్ లకు సరిపడా ఉండాలని లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.యూరియా సరిపడా ఉందని ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసిన,ఎరువులు కొరత కావాలని ఎవరైనా సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఏఓ వెంట ఏఈవోలు మహేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి....



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన వివిఎం బంజర్ రింగ్ సెంటర్ లో సమస్మరణ సభని నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు వి. ఎస్. అచ్చిదానందం చిత్రపటానికి పూలదండ వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి 2006 నుండి 20 11 వరకు ముఖ్యమంత్రిగా చేసి కేరళ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. వ్యవసాయ రైతు కార్మిక వర్గం చేదోడు వాదోడుగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర అచ్యుతానందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చిమట విశ్వనాథం, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకల బాజీ, మిద్దె స్వామి, ఇతర పార్టీ నాయకులు భూక్య ప్రసాద్ మల్లెల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**=ంసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు, -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు, -బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ, -ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు నిర్వహించిన వీసి లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను మండల ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం నాణ్యత ను తనిఖీ చేయాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ ప్రకారం అక్కడ అందించే భోజనానికి మార్కులు అందించాలని, ప్రతి వారం ఈ తనిఖీలపై రివ్యూ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితులు బయట ఫుడ్ అనుమతించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులలో త్వరగా పరిష్కరించే వాటికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఏ రోజుకు ఎన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయో షెడ్యూల్ తయారు




చేయాలని, దీనిపై తహసిల్దార్ లతో ప్రత్యేకంగా వీసీ నిర్వహించాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్, పీడీ హౌసింగ్ ను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మినహాయించి మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద జిల్లాలో



గుర్తించిన బ్లాక్ ప్లాంటేషన్ స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, స్థానిక ఎమ్మెల్యే,మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలో ఉన్న ఎత్తైన మొక్కల లెక్కలు పక్కాగా తీయాలని అన్నారు. మన దగ్గర ఎన్ని ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి, బయట నుంచి ఎంత ప్రొక్యూర్ చేసుకోవాలో రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.పౌర సరఫరాల శాఖలో గన్ని బ్యాగుల రికన్సీలేషన్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డుల పంపిణీకోసం మంత్రివర్యులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి కు నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటీసీ కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, కార్మిక శాఖ, అటవీ, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# విపత్తుల సహాయార్థం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-విపత్తు నిర్వహణ కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్**
**-3 షిఫ్టులలో పని చేసేందుకు సిబ్బంది కేటాయింపు**
**- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం సూర్య బ్యూరో జూలై -22:**
విపత్తు నిర్వహణ కోసం జిల్లా కేంద్రం, కలెక్టరేట్ నందు 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాకాలం ను దృష్టి లో వుంచుకొని జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (గ్రౌండ్ ఫ్లోర్ జి-13) నందు 24 గంటల పాటు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, 3 షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. సహాయ, సహకారాల కోసం వచ్చిన కాల్ కు అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ అన్నారు. వరదలు, ఇతర విపత్తుల నేపథ్యంలో ఎటువంటి సహాయ, సహకారాలు అవసరం ఉన్నా లేదా ఎవ రైనా ఎటువంటి ఆప దలో చిక్కుకున్నా, ఏదైనా ముఖ్యమైన సమాచా రం జిల్లా యంత్రాంగానికి అందించాలన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నేడు ఉదయం 11.00గంటలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొం గులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. కావున ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు ఈ క్రమంలోలబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రావాలనిలిమంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

# కేరళ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి....

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన విఎం బంజర్ రింగ్ సెంటర్ లో సమస్మరణ సభని నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు వి. ఎస్. అచ్చిదానందం చిత్రపటానికి పూలదండ వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి 2006 నుండి 20 11 వరకు ముఖ్యమంత్రిగా చేసి కేరళ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. వ్యవసాయ రైతు కార్మిక వర్గం చేదోడు వాదోడుగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర అచ్యుతానందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చిమట విశ్వనాథం, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకల బాజీ, మిద్దె స్వామి, ఇతర పార్టీ నాయకులు




భూక్య ప్రసాద్ మల్లెల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల చివరి తేది జులై30

**కల్లూరు జులై22(సూర్య న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ ఆద్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 10 మరియు ఇంటర్ అగ్మిషన్లు పొందుటకు గడువు ఈ నెల 30 వ తేది వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించ వచ్చునని విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ కోఆర్డినేటర్ ఎస్.కె ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లాలేని వారు, అదేవిధముగా ఇంటర్ ఒకే సంవత్సరములో పూర్తి చేసుకొనవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక కల్లూరు లో గల విజ్ఞాన్ విద్యానికేతన్ హైస్కూల్ నందు 998583515, 7093554882 ఈ నెంబర్లలో సంప్రదించగలరు.

# వందేళ్ల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ

-దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించింది
-చంద్ర నరేంద్ర కుమార్
-అశ్వారావు పేటలో ఈ నెల 26,27 తేదీల్లో జిల్లా మహాసభలు
-విజయవంతం చెయ్యాలని కార్యకర్తలకు చంద్ర పిలుపు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ కోరారు. మంగళవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం యాస రోశయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ నెల 26,27 తేదీల్లో అశ్వారావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో జరిగే జిల్లా మూడవ మహాసభ ను విజయవంతం చెయ్యాలని పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించి, వందేళ్ల సుధీర్ఘ పోరాటల చరిత్ర కలిగిందని పేర్కొన్నారు. భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దేశ జాతియోద్యమ పోరాటంలో విరోచితంగా పోరాడిందని,హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగున్నర వేల మంది అమరుల ప్రాణత్యాగంతో తెలంగాణను భరత్ లో విలీనం చేసిన చరిత్ర సిపిఐ పార్టీదని తెలిపారు.తెలంగాణలో నాటి సాయుధ పోరాట అనంతరం పోడు, ప్రభుత్వ బంచారాయి భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐ ముఖ్యభూమిక పోషించిందన్నారు.జిల్లాల్లో గిరిజన, గిరిజ నేతర పేదల చేతుల్లో ఉన్న భూములకు భద్రత కావాలని,పోడు సాగు చేసుకుంటున్న పేదలకు హక్కు పత్రాల ఇవ్వాలని వేలాది మందిని సమీకరించిందని పేర్కొన్నారు.సాగునీటి కోసం భద్రాద్రి జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు గుర్తించి గోదావరి జలాలను జిల్లా కు మళ్ళిచడం ద్వారా ఈ ప్రాంత భూములను సస్యశ్యామలం చేసేందుకు సిపిఐ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు. సింగరేణి, కేటీపీఎస్,బిపిఎల్,హెవీ వాటర్ ప్లాంట్,ఎన్ఎండిసి,నవభారత్ తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్యవర్గానికి సిపిఐ అండగా నిలిచిందని ,కార్మిక హక్కుల సాధనలో పరిశ్రమ పురోగతిలో సిపిఐ తన ప్రజా సంఘాలు ఎనలేని కృషిని కొనసాగుస్తున్నాయని అన్నారు.జిల్లాలో లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గాన్ని,వ్యవసాయ కార్మికులను, రైతులను, యువజన, విద్యార్థి, సమర శీల పోరాటాలను ఈ జిల్లాలో సిపిఐ నిర్వహిస్తోందన్నారు. భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కొరకు సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణకై ఈ నెల 26, 27 తేదీల్లో జిల్లా సిపిఐ 3వ మహాసభలను జయప్రదం చేయాలని చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఎల్లంకి మధు, వలమల్ల సామేలు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, కిలారి ముత్యాలు, సిరిపురపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కంప్యూటర్ వితరణ




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1986-87 పూర్వ విద్యార్థులు మంగళవారం రూ 42,500 విలువగల కంప్యూటర్, ప్రింటర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే తలంపుతో కంప్యూటర్ వితరణ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మీరు కూడా ఉన్నత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్నారు పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పిల్లల చదువుల కొరకై అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంపన మధు, కుందూరు శ్రీనివాస్ రెడ్డి , మిట్టకంటి వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబిలినేని మురళీకృష్ణ, ఎంపల్ల సిద్దారెడ్డి, అమరపూరి శారద, చావ రమాకుమారి, తాళ్లూరి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు శంకర్రావు, వీధుల రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, మున్నాలాల్, మంగయ్య, మూర్తి, జ్యోతి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులగూడెం చింతలచెరువు ఆయకట్ట రైతుల సమస్యలు పరిష్కరించండి

- రైతుల ఆవేదన..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామ సమీపంలో ఉన్న చింతలచెరువు ఆయకట్ట దిగివనున్న రైతుల సమస్యలను పరిష్కరించాల ని పలువురు రైతులు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలచెరువు అలుగు కాలువకు తూరలు వేసి పూడ్చినందున అలుగు కట్టకు గండ్లు పడి వరద నీరు వరద నీరు పొలాల మీదకు వచ్చి పంటలు ముంపుకు గురవుతున్నందున అధికారులు చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సుమారు 150 ఎకరాలు ఉన్న ఆ యకట్టకు వర్షాకాలం కావడంతో చెరువులు నిండిన అనంతరం చెర వులో నీరు బయటకు వెళ్ళుటకు చెరువుకు రెండు అలుగు కాలువలు ఉన్నాయని ఇందులో మెరక అలుగు కాలువ ఉన్నదని తెలిపారు. ఈ కాలవకు రెండు వైపులా దొడ్డా శ్రీరామమూర్తి అనే రైతు ఉన్నాడని ఆ రైతుకు ఉన్న వ్యవసాయ భూమిలోకి రాక పోకలకు అనుకూలంగా చెరువు మెరక అలుగు కాలువకు ఆయన పొలం వద్ద తూరలు వేసి కాలువ పూడ్చి వేసినందువలన వరద వచ్చినప్పుడు అలుగు ప్రవాహవు నీరు ఒత్తిడికి చెరువులు గండ్లు పడి మిగతా రైతుల పంట లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఈ దిశలోనే తూరలు తొలగించాలని సంబంధిత రైతుకు పలుమార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చెరువు అలుగు కాల వను పరిశీలి ంచి అలుగు కాలుపై వేసిన తూరలు తొలగించి సంబం ధిత రైతుపై చర్యలు తీసుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ కు కూడా వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు రైతులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు రంగా రావు, రామచంద్రరావు, కుమారస్వామి, వెంకటేశ్వరరావు ప్రసాద్, ఎన్ వి సత్యనారాయణ, కుంచం మహేష్, కూరం వెంకటేష్, పాల్గొన్నారు.

# ఇల్లందు సిఐగా తాటిపాముల సురేష్

-టేకులపల్లికి బదిలీ అయిన బత్తుల సత్యనారాయణ






ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నూతన ఎస్ హెచ్ ఓ గా తాటిపాముల సురేష్ ను ప్రభుత్వం నియ మించింది. సురేష్ ఇప్పటి వరకు టేకులపల్లి సిఐ గా పని చేశారు. అదేవిధంగా ఇల్లందు సిఐ గా పని చేసిన బత్తుల సత్యనారాయణ ను టేకులపల్లి ఎస్ హెచ్ ఓ గా నియమిస్తూ ప్రభుత్వ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి

# పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై 22)సింగరేణి మండలంలో మధ్యాహ్నభోజనం వంటలకు వంట పాత్రలు ను ప్రభుత్వం అందజేసింది.వీటిని మంగళ వారం ఎంఈవో దుగ్గిరాల జయరాజు ఆయా పాఠశాలల హెచ్ఎం లకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలం లో 74 మధ్యాహ్నం భోజనం వండుతున్న పాఠశాలలకు గాను 49 పాఠశాలలకు వంట పాత్రలు వచ్చియన్నారు.

మధ్యాహ్నభోజనం వండే ఏజన్సీలు పాత్రలు సరిగా లేక ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం స్పందించి పాత్రలను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు, ఎంఐఎస్,సిసిఓ, స్ట్రాంగ్ టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం










మామిళ్లగూడెం, జూలై 22: సూర్య మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిగా, శ్రీ చైతన్య స్కూల్ (మామిళ్లగూడెం బ్రాంచ్) స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఇవాళ గ్రీన్ ఇండియా మిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు అతిథులు అందరూ కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ"పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వయస్సులోనే పిల్లల్లో ఈ బాధ్యతాభావాన్ని కలిగించడం అత్యంత అవసరం ఈ గ్రీన్ ఇండియా మిషన్ ద్వారా విద్యార్థుల్లో అవగాహన కలిగించడమే మా లక్ష్యం." అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరిత నినాదాలు చేయడంతో పాటు, పర్యావ రణానికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పెసర ప్రభాకర్ రెడ్డి గారు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ కన్నంత రెడ్డి ఉపేందర్ రెడ్డి గారు(లాయర్), ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్,డాక్టర్ శీలం రెడ్డి సరీన్ రెడ్డి గారుMDS (JD Hospital, ఖమ్మం), లయన్స్ క్లబ్ సెక్రటరీ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థుల్లో పర్యావరణంపై చైతన్యం కలిగించడంతోపాటు, వారిని సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దతాయి,అని తెలియజేశారు" . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజిఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ , హై స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు , హై స్కూల్ అకాడమిక్ డీన్ ఉమా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈ నేల 24 న టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా మాసభను జయప్రదం చేయండి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి ( కారేపల్లి జూలై 22)ఈనెల జూలై 24న వైరా పట్టణంలో జరగ నున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకులు తాత శ్రీనివాస్ రావు కోరారు.మంగళవారం మండల కేంద్రంలో మహాసభ సనహక సభపై ఆయన మాట్లాడుతూ...ఈ నేలలో 24న వైరాలో జరిగే జిల్లా మహాసభకు జిల్లా పరిధిలోనే ముగ్గురు మంత్రులతో పాటు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు.జిల్లా పరిధిలోనే సంఘం బాధ్యులు,మండల స్థాయి జర్నలిస్టులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని తాతా శ్రీనివాసరావు కోరారు. మహాసభలలో అనేక జర్నలిస్టు సమస్యలపై పరిష్కారం కోసం తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని,ఈ మహాసభలలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైరా నియోజకవర్గ పరిధిలోనే జర్నలిస్టులు సకాలంలో హాజరై విజయంతం చేయాలని కోరారు. ఈ సనహక సమావేశంలో సింగరేణి మండలానికి చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు.

## మతి స్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్య వంతునిగా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



మతిస్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్యవంతంగా చేసిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన కుటుంబ సభ్యులకు అప్పగించారు.గత డిసెంబర్ నెల 23 వ తేదీన ఖమ్మం పట్టణం లకార%శీ% పార్క్ సమీపంలో ఒక 47 సంవత్సరాల వ్యక్తి అర్ధనగ్నంగా ప్రజల మీద రాళ్ళు రువ్వుతూ భయభ్రాంతులకు గురిచేస్తుంటే ఖమ్మం 1వ పట్టణ పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ వ్యక్తిని పట్టుకొని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా సుమారు 7నెలల తర్వాత కోలుకొని తన పేరు మణి అని, ఊరు విదుథాలై పురం,తిరుచిరాపల్లి జిల్లా తమిళనాడు రాష్ట్రం అని తమిళంలో తన వివరాలు తెలిపాడు. దాతల సహకారంతో 21/07/2025 న ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి బయలుదేరి 900కిలోమీటర్లు ప్రయాణించి మంగళవారం అతని స్వస్థలం తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లి జిల్లా విధుతలై గ్రామం చేరుకొని అతని భార్య లలిత కుమారుడు మోహన్ కు అప్పగించడం జరిగింది. కనిపించకుండా పోయిన వ్యక్తి ఒక సంవత్సరం తర్వాత ఇంటికి చేరవేసిన అన్నం శ్రీనివాసరావు ను అతని కుటుంబ సభ్యులు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు మెట్టు బుజ్జిబాబు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### –ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నేడు జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని సుందరయ్య భవనంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీసులో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్ లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్




విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మధు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు పక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరుణ్ ,వినోద్, త్రినాథ్ ,లోకేష్, మనోజ్, లక్ష్మీనారాయణ, అనిల్, స్టాలిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### – 7 కేజీల 560 గ్రాముల గంజాయిని, ఒక మోటార్ సైకల్ స్వాధీనం చేసుకున్న పోలీస్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

చెడు వ్యసనాలకు బానిసై డబ్బును సులువుగా సంపాదించాలని ఒక వ్యక్తి గంజాయి సరఫరా చేస్తుండగా పోలీసులకు పట్టుబడ్డ సంఘటన సత్తుపల్లిలో మంగళవారం చోటుచేసుకున్నది. కల్లూరు ఎసిపి రఘు, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం . మంగళవారం ఉదయం సమయం లో కల్లూరు ఏసిపి ఏ రఘు ఉత్తర్వుల మేరకు టి .శ్రీహరి ఇన్స్పెక్టర్ సత్తుపల్లి పి . ప్రదీప్ ఎస్ ఐ ని సిబ్బందిని పెట్రోలింగ్ మరియు వెహికిల్ చెకింగ్ కి పంపడం జరిగింది. వారు పెట్రోలింగ్ లో భాగంగా సత్తుపల్లి వేంసూర్ రోడ్డులో ఫారస్ట్ అర్బన్ పార్క్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా, సత్తుపల్లి బస్ స్టాండ్ వైపు నుండి ఒక వ్యక్తి మోటార్ సైకల్ పై వస్తూ వాహన తనిఖీ చేయు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పోలీసు వారు పట్టుకొని అట్టి 17 సంవత్సరాల బలుడును పట్టుకొని ఆపి పంచుల సమక్షం లో విచారించగా, అతను చెడు వ్యసనలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలని, గంజాయి కొనుక్కొని వచ్చి వాటిని చిన్న ప్యాకెట్స్ గా చేసి పాకెట్ ను 500 రూపాయలకు కావలసిన వారికి అమ్ముతూ వచ్చిన డబ్బులు తన జలసాలకు వాడుకుంటాడు. మరియు తన స్నేహితులతో కలసి డబ్బులు లేనప్పుడల్లా మోటార్ సైకల్ దొంగతనాలు చేసుకొని మోటార్ సైకల్ ను తీసుకొని ఒరిస్సా రాష్ట్రం లోని ఒక వ్యక్తి వద్దకు వెళ్ళి గంజాయి కొనుక్కొని తీసుకొని వచ్చి పీల్చుతూ,అమ్ముచూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. అదేవిధముగా నిన్న సూర్యపేట, మధిర కు చెందిన ఇద్దరు స్నేహితులతో కలసి మళ్ళీ గంజాయి కొనుగోలు చేయుటకు ఏలూరులో, విజయవాడ



లో దొంగతనము చేసిన మోటార్ సైకల్ ను వేసుకొని ముగ్గురు కలసి ఒరిస్సా రాష్ట్రం లోని ఒక వ్యక్తి వద్దకు వెళ్ళి 7 1/2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి విజయవాడ లో దొంగతనం చేసిన మోటార్ సైకల్ అతనికి ఇచ్చి, ఇంకొక ఏలూరు నుండి దొంగతనము చేసుకొని వచ్చిన మోటార్ సైకల్ పై ముగ్గురు వస్తే పోలీసు లకు అనుమానం వస్తుందని సూర్యపేట, మధిర కి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుబడతాము అని వాళ్ళలో సూర్యపేట, మధిర కు చెందిన ఇద్దరు బస్సులో వెళ్ళి సత్తుపల్లి లో ఉంటాము అనుకోగా, మైనర్ బాలుడు మోటార్ సైకల్ పై గంజాయి తీసుకొని సత్తుపల్లి బస్ స్టాండ్ కు రాగా అక్కడ మిగిలిన ఇద్దరు కనిపించక పోవడం తో వాళ్ళు ఇంటికి వెళ్ళి ఉంటారని మైనరు బాలుడు తన మోటార్ సైకల్ పై గంజాయితో వస్తుండగా పోలీసు వారు సత్తుపల్లి వేంసూర్ రోడ్డులో ఫారస్ట్ అర్బన్ పార్క్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా వారిని చూసి పారిపోతుండగా పట్టుకున్నాము. అక్కడ మైనర్ బాలుడు దొరకగా, అతని వద్ద నుండి 7.560 గ్రాములు గంజాయిని, ఒక మోటార్ సైకల్, స్వాదీనపరచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి, ఇట్టి జువైనల్ ను జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరచడం జరుగుతుంది అని తెలియజేశారు. సీఐ ,ఎస్ఐ ,పెట్రోలింగ్ సిబ్బందిని ఏసీపి రఘు అభినందించినారు.

## యూరియకు కొరతలేదు...

### –పెర్టీలైజర్ షాఫ్ లను తనిఖీ చేసిన డి ఎ ఒ పుల్లయ్య

### – ఆధార్ కార్డు లేకుండా యూరియా ఇవ్వద్దు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

రోజు రోజుకు వ్యవసాయం సాగు ఊపందుకున్నతరుణంలో పెరిలైర్స్ వాడకం పెరుగుతుంది.ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా,రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు.మండల కేంద్రంతో పాటు తనికెళ్ళ,పెద్దగోపతి గ్రామాలలో ఉన్న పర్టీలైజర్స్ షాపు లను తనిఖీ చేశారు.పెర్టీలైజర్స్,పెస్టిసైడ్స్ విక్రయాల నమోదులను రికార్డులను పరిశీలించారు.అనంతరం ఎరువుల నిలవ గౌడన్ లను పరిశీలించి స్టాక్ వివరాలు పరిశీలించిన తర్వాత షాపు యజమానులకు పలుసూచనలు చేసారు.ఈ సందర్భంగా డిఎఒ పుల్లయ్య మాట్లాడుతూ...యూరియా పై వస్తున్న వదాంతలు రైతులు ఎవరు నమ్మొద్దని కావల్సిన యూరియా అందుబాటులో వుందని అవసరాన్ని బట్టి వాడకం చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే యూరియా నెలవారీ కోటగా వస్తుందన్నారు.

షాప్ యాజమానులు ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు లో నమోదు చేయాలని భూమి ఎక్కువ వున్నకాని ప్రతి రైతుకు ఆధార్ కార్డు కు 4గు బ్యాగ్ లు ఇవ్వాలన్నారు.కొంతమంది చేపల చెరువులో క్వారి బాంబులకు,నకిలీ పాలకు వాడే అవకాశం ఉన్నందున వ్యవసాయేతర అవసరాలకు ఇవ్వద్ద,రైతులకు ఇతర ఎరువులు బలవంతంగా లింక్ పెట్టి ఇస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన ఎచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో దొడ్డిగొర్ల బాలాజీ, ఏ ఈ ఒ లు పాల్గొన్నారు.



# మతి స్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్య వంతునిగా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మతిస్థిమితం లేని వ్యక్తిని ఆరోగ్యవంతంగా చేసిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత డిసెంబర్ నెల 23 వ తేదీన ఖమ్మం పట్టణం లకార%శీ% పార్క్ సమీపంలో ఒక 47 సంవత్సరాల వ్యక్తి అర్ధనగ్నంగా ప్రజల మీద రాళ్ళు రువ్వుతూ భయభ్రాంతులకు గురిచేస్తుంటే ఖమ్మం 1వ పట్టణ పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ వ్యక్తిని పట్టుకొని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా సుమారు 7నెలల తర్వాత కోలుకొని తన పేరు మణి అని, ఊరు విదుథాలై పురం,తిరుచిరాపల్లి జిల్లా తమిళనాడు రాష్ట్రం అని తమిళంలో తన వివరాలు తెలిపాడు. దాతల సహకారంతో 21/07/2025 న ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం నుండి బయలుదేరి 900కిలోమీటర్లు ప్రయాణించి మంగళవారం అతని స్వస్థలం తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లి జిల్లా విధుతలై గ్రామం చేరుకొని



అతని భార్య లలిత కుమారుడు మోహన్ కు అప్పగించడం జరిగింది. కనిపించకుండా పోయిన వ్యక్తి ఒక సంవత్సరం తర్వాత ఇంటికి చేరవేసిన అన్నం శ్రీనివాసరావు ను అతని కుటుంబ సభ్యులు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు మెట్టు బుజ్జిబాబు లాలయ్య పాల్గొన్నారు.

# జూలై 24న ఖమ్మంలో జరగబోయే వికలాంగుల,చేయుత పెన్షన్ దారుల సింహగర్జన

## - జూలై 24న దివ్యాంగుల మహాగర్జన

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి, వృద్ధులు వితంతువులకు 4000/- పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి. ఎమ్మార్పీఎస్ డిమాండ్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధి లోని గ్రామంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు, ఒంటరిమహిళల తో, మంగళవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ (%ఎష్టజూం % మహిళ అధ్యక్షురాలు భారతి, భయ్యా ఎల్లయ్య, ఎస్ డి సైదాబీ ఏన ుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య ) పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6



వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని రేవంత్ సర్కార్ పింఛన్లు పెంచుతామని మాట తప్పింది పింఛన్ల పెంపు మరో పోరాటానికి సిద్ధం కావాలి అన్నారు. ఈనెల 24 న గురువారం మందకృష్ణ మాదిగ వికలాంగుల తరఫున పోరాటం చేయడానికి ఖమ్మం వస్తున్నారు కావున వృద్ధులు, వితంతులు,వికలాంగులు, ఒంటరి మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# క్రీడలు ఐక్యతకు దోహదం చేస్తాయి. - నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీ. శే. వేముల వెంకటేశ్వర్లు స్మారక పోటీలు 4 రోజుల పాటు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక, ఆరోగ్యానికి దోహదం చేస్తాయని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించాలని తద్వారా క్రీడలను ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు. కులమతాలకి అతీతంగా క్రీడలు దోహదపడతాయని ఆయన వివరించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు.స్పాన్సర్ : వేముల లక్ష్మణ్ (ఆస్ట్రేలియా), ప్రథమ బహుమతి : రమేష్ (పండు) ఉపేందర్, వాసు.ద్వితీయ బహుమతి : మందులు ఉపేందర్, శరత్, పి. గోపితృతీయ బహుమతి : అక్బర్, విక్టరీ, రంగారావు గెలుచుకున్నారు.ఆర్గనైజర్లు : స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ బుర్రి వెంకట్ కుమార్, 52 డివిజన్ కార్పొరేటర్, నర్రా రమేష్, మాజీ కౌన్సిలర్, వహీద్ సుభాని, హరీష్, కిన్నెర లక్ష్మణ్, ఉప్పల్ రమేష్, సంపత్, చిన్న లక్ష్మణ్, మాన్సింగ్ మేడ వెంకటేశ్వర్లు, ఉసేన్, కిషోర్, బాలాజీ, తరుణ్ తదితరులు. అనంతరం షటిల్ క్రీడాకారులు హనుమంతరావు, చిన్న లక్ష్మణ్ మాన్సింగులకు సన్మానం నిర్వహించడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పంపిణీ చేశారు.మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిలను అందించనున్నట్లు తెలిపారు.మండలం లోని 58 ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

10 కేజీల గిన్నె. 30 కేజీల గిన్నె,50 కేజీలు గిన్నె,15 కేజీల గిన్నె.1 కేజీ స్టీల్ బేషిన్,1 కేజీ స్టీల్ కంటైనర్. 1 లీటర్ వాటర్ జగ్గు.100 గ్రాముల స్పూన్ రైస్,100 గ్రాముల స్పూన్ సాంబర్ తదితర వంట సామాన్లు ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏజెన్సీలు వంట సామాగ్రిని వినియోగించి రుచికరమైన వంటలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతు నరేందర్.తొర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దండి సురేష్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఏదులా పురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో గల ఆయన నివాసంలో బుధవారం ఖమ్మం రూరల్ మండలం విలేకరులు, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య, ఆరె కోడు గ్రామ సిపిఐ శాఖ నాయకులు కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువలతో సత్కరించారు. అలాగే ఆయనకు పలువురు ప్రముఖులు శ్రేయోభి లాషులు ఫోన్ ద్వారా తమ విషెస్ ను తెలిపారు . ఈ కార్యక్రమంలో విలేకరులు లక్ష్మారెడ్డి, రంగారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, అశోక్ ,స్వరూప్, ఉద్యమకారులు అంబాల రామారావు, అంగిడి బిక్షం ,తునికి పాటి చారి , షేక్ శక్రుద్దీన్ , వలికొండ పాపయ్య, ఉల్లోజు వెంకన్న , కుక్క సత్యం ,వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, రామాంజనేయులు వడిత్య రాజేష్ అరె కోడు సిపిఐ శాఖ సభ్యులు ఆరంపుల సైదులు, కొరివిరి ,సంగయ్య ,నాగేశ్వరరావు ,శ్రీను ,మధుసూదన్ ,సుదగాని రాములు, తోకల అచ్చయ్య, వెంకయ్య ,హరీష్ , సీతారాములు తదితరులు పాల్గొన్నారు.- మీ అభిమానానికి ధన్యుడిని...సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తనపై ఎనలేని అభిమానం చూపిస్తున్న మీ అభిమానానికి ధన్యుడినని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యత తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఇదే ఆధార అభిమానాలను ముందుముందు కూడా ఉండాలని ఆకాంక్షించారు.

# గోవింద్రాల, కొత్త లింగాల లో వైద్యశిబిరం!

**-ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి!**

**- డాక్టర్ శ్రీనివాసరావు, రిషిత.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

టీవీ ముక్తభారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గోవింద్ రాల కొత్త లింగాల గ్రామంలో జిల్లా టీవీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు గారి ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడిన ప్రజలకు షుగరు టీబి వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి తెమడ పరీక్షలు చేసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగింది. అలాగే టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.టీబి వ్యాధి లక్షణాలు రెండు వారాల కంటే మించిన జ్వరం, దగ్గు, బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం, దగ్గుతో పాటు రక్తం పడడం, క్షయ వ్యాధి యొక్క లక్షణాలు అన్నారు. వీటిని గమనించి ప్రభుత్వ వైద్యశాలల్లో పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిర్ధారణ అయితే ఉచితంగా మందులు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ ఆఫీసర్ రాధాకృష్ణ. హెల్త్ సూపర్వైజర్లు శ్రీనివాస్ లక్ష్మి. విజయ్ కుమారి. ఏఎన్ఎం లు ముంతాజ్.గురవమ్మ దేవమణి పంచాయితీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్. రాజేందర్ ఆశాలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ దుకాణం వద్ద స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలి

### –దుకాణాలను, సొసైటీలను తనిఖీ చేసిన –ఏడీఏ సతీష్.

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ దుకాణం వద్ద స్టాక్ బోర్డు ను తప్పకుండా ఏర్పాటు చేయాలని కూసుమంచి ఏడీఏ సతీష్ ఆదేశించారు.మండలం లోని వివిధ గ్రామాలలో సొసైటీలను,ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రిజిష్టర్ నిర్వహణ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .దుకాణం వద్ద ఉన్న స్టాక్ ను రైతులకు తెలియజేసేలా బోర్డులను ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. డీలర్లు ఎరువుల కుత్రి కొరత సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.రిజిష్టర్ నిర్వహణ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఫెర్టిలైజర్స్ అండ్–పెసిసెడ్స్ అసోసియేషన్



ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం రాధా,ఏఈఓ లు,డీలర్లు ధీరవద్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, రామారావు, రామలక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షం....ఇళ్లలోకి చేరిన వరద నీరు

### – ఆదుకోవాలని వేడుకుంటున్న ప్రజలు



వైరాటౌన్(సూర్య న్యూస్):– ప్రజా ప్రతినిధులు ఉన్నంత కాలం హామీలుతోనే నెట్టుకొచ్చారు.పదవి కాలం ముగిసింది.ఎక్కడ సమస్య అక్కడే ఉంది.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి .వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల పరిధిలోని స్టేజీ పినపాక గ్రామంలో ఇళ్లల్లోకి వరద నీరు చేరింది.వరద వచ్చిన ప్రతిసారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇళ్ల నుంచి వరద ఎత్తిపోసుకోవడానికి ఆపసో పాలు పడాల్సి వస్తోంది.ఇదిలా ఉండగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక తడకమల్ల నాగరాజు ఇంట్లోకి వర్షం నీరు రావడంతో ఇల్లంతా వర్షపు నీటితో నిండిపోయింది.వంట పాత్రలు,మంచాలు, దుస్తులు పూర్తిగా వర్షపు నీటితో మునిగిపోయి అవస్థలు పడ్డారు.జనాభా తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించలేదని,మురుగునీటి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని,వర్షాకాలం వచ్చిందంటే లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న వారందరూ బిక్కు బిక్కుమంటూ నివసించాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి తమని ఆదుకోవాలని వేడుకున్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ....



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**

మండలంలోని కూసుమంచి,పాలేరు, చౌటపల్లి, జీళ్ల చెరువు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తనిఖీ చేశారు. డీలర్లు ఎరువుల ధరల పట్టిక నిలువ వివరాలను రైతులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు విక్రయాలు ఈ పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు. లైసెన్స్ లో ఓ పాములను పొందుపరచుకోవాలని తెలియజేశారు..

# స్టేట్ బార్ ఎన్నికల పోస్టర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు....



**ఖమ్మం సూర్య మెజర్ న్యూస్:**

త్వరలో జరగబోయే తెలంగాణ స్టేట్ బార్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్రి. ప్రకాశ రావు ని గెలిపిచాలని తన క్యాంపు కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరణ చేసారు. వర్ధన్నపేట ఏం ఎల్ ఏ కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ రాబోయే తెలంగాణా బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పేదల బహుజనుల కోసం ప్రశ్నించే గొంతుకగా పోటీ చేస్తున్న మద్రి ప్రకాశరావు కు మద్దతు తెలిపి గెలిపించాల్సిన అవసరం ఎంత అయినా ఉన్నదని తెలిపారు.రాష్టంలో ఉన్న ప్రతీ మాల న్యాయవాది మద్రి గెలుపు కోసం పాటుపడాలని తద్వారా స్టేట్ బార్ లో మన గొంతుక గా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల ఆనంద్ డా ఎస్ వేంకటేశ్వర్లు, జమ్మి జైపాల్ విజయకుమార్, జంగం లక్ష్మణ్ రావు స్కాలర్ ఎస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో జాగ్రత్తలు పాటించండి.....

### మండల వ్యవసాయ అధికారి వాణి



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

మూడు నాలుగు రోజులుగా ఇస్తారంగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా పత్తి పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధిక వర్షాలకు వల్ల పత్తి పంటను కాపాడుకోవడానికి చేపట్టవలసిన యజమన్న పద్ధతుల్లో ముఖ్యంగా నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలన్నారు. వీలైనంత త్వరగా భూమిలో కేవలం తేమను తగ్గించడానికి కృషి చేయాలన్నారు...

# అంగన్వాడీ కేంద్రంలో పాముల కలకలం...!

### –పరుగులు తీసిన చిన్నారులు...



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బీల్యాతండా అంగన్వాడీ కేంద్రంలో పాములు సంచరిస్తున్నాయి.రోజు మాదిరిగానే మంగళవారం అంగన్వాడీ టీచర్ పార్వతి కేంద్రం తాళాలు తీస్తుండుగా... ఒక్క సారిగా ఓ పాము గదిలోని నుంచి బయటకు వచ్చింది...దీంతో టీచర్ ఉలిక్కిపడి పరుగులు తీసింది. ఆమెతో పాటు చిన్నారులు కూడ ఆమె వెంట పరుగులు తీశారు. అంగన్వాడీ కేంద్రం చుట్టూ చెత్త చెదారం... రాళ్లు, మట్టి కుప్పలు పడేయటంతో పాములకు కేంద్రంగా మారింది.విష సర్పాలు అంగన్వాడీ కేంద్రంలో బుస కొడుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్ల్యక్షం వలన కేంద్రం లో పాములు సంచరిస్తున్నాయి.దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వర్షంకు ఇళ్లలోకి చేరిన నీరు...

### –తడిసి ముద్దైన నిత్యవసర సరుకులు వస్త్రాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వర్షం నీరు కాలనీ ని ముంచేత్తింది... ఇళ్లలో నిత్యవసర సరుకులు.. .వస్త్రాలు తడిసి ముద్దైయ్యాయి. నీళ్లలోనే జాగారం చేస్తున్నారు. ...వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం ఎస్సీ కాలనీ మంగళవారం కురిసిన వర్షం జోరుకు ఇళ్లు నీటిలో మునిగిపోయాయి. దంచికొట్టిన వాన వలన గ్రామంలో వర్షపు నీటి వరద కాలనీ ని ముంచేత్తింది.పలువురు ఇళ్లలోకి నీరు చేరి ఇంట్లో ఉన్న బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు, వస్త్రాలు,సిమెంట్ బస్తాలు, ధాన్యం బస్తాలు నీటిలో మునిగిపోయాయి. మొత్తం తడిసిపోయాయి. ఇంటి నిండా నీరు చేరటంతో చెరువు ను తలపిస్తున్నాయి.కాలనీ వాసులు వర్షం వలన తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గ్రామం లోని వరద మొత్తం కాలనీ పై పడటంతో ప్రజలు అవసలు పడుతున్నారు. కాలనీ లో ముంపు కు గురికాకుండా ప్రతిమయం శరీర తీసుకోవాలని సొసైటీ మాజీ డైరెక్టర్ రావేళ్ల కృష్ణారావు,శ్రీనివాస్ రావు లు అధికారులను కోరారు.

# బాలిక అదృశ్యం

**కల్లూరు జులై22(సూర్య న్యూస్):**

కల్లూరు మున్సిపాలిటీ పరిధి తూర్పు లోకారానికి చెందిన 17 సంవత్సరాలు వయస్సు గల బాలిక జులై21న తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన తర్వాత కుమార్తె కనబడకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలలో బంధువులు ఇండ్ల వద్ద వెతికినప్పటికీ ఆచూకీ కనబడకపోవడంతో మంగళవారం పోలీస్ స్టేషన్ కల్లూరు యందు తప్పిపోయిన బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి హరిత ఒక ప్రకటనలో తెలిపారు

# విద్యార్థులు విద్యావకాశాలలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-మెరుగైన విద్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
-రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్









ఖమ్మం (సూర్య బ్యూరో):
విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని వచ్చాయా, విద్యా బోధన ఎలా ఉంది, రోజు మంచిగా మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీసారు. విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించారు. అపై తొమ్మిదవ తరగతి విద్యార్థులకు టీచర్ లాగా కలెక్టర్ బోర్డు పై లెక్కలు వ్రాసి గణితం పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా బట్టిపట్టకుండా అర్థం చేసుకొని చదువాలని సూచించారు. సైకిల్ నేర్చుకోవడం కోసం పడుతూ లేస్తూ ఎలాగైతే ప్రయత్నిస్తామో, అదే విధంగా విద్య పట్ల అనుమానాలు నివృత్తి చేసుకుంటూ మంచిగా చదువుకోవాలన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న రెండు టాయిలెట్స్, విశాలంగా ఉన్న గ్రౌండ్, నూతనంగా మంజూరు అయిన బీసీ హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయు శ్రీమన్నారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు అధికారులు, తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డుల మారిన

## -విలియన్ గ్రౌండ్ -శుభ్రం చేయాలంటున్న వాకర్స్

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ఆహ్లాదకరంగా ఉండే ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ పుణ్యామాని డంపింగ్ యార్డ్ లా తయారైందని నడక సాదకులకు ఇబ్బంది కారంగ ఉందని ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నడక సంపాదకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఖమ్మం నగర పాలక సంస్థ నగర ప్రజలకు వాకింగ్, ఓపెన్ జిమ్, ఎక్సర్ సైజ్, వ్యాయామాలు చేసుకునేందుకు అనువుగా తక్షణమే పెవిలియన్ మైదానాన్ని శుభ్రపరచాలని కోరుతున్నారు. పెవిలియన్ గ్రౌండ్ నగర పాలక సంస్థ వివిధ రకాల వ్యాపార సంస్థలకు అద్దెకు ఇస్తున్నారే కానీ తర్వాత పెవిలియన్ గ్రౌండ్ శుభ్రత మరిచి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజలను ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఒక గంటసేపు వ్యాయామాలు చేయాలని చెప్తుంటే అందుకు నగర ప్రజలు నిత్యం పెవిలియన్ గ్రౌండ్ నందు వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నారని అటువంటప్పుడు పెవిలియన్ గ్రౌండ్ ను నగర పాలక సంస్థ ఎందుకు ఇలా డంపింగ్ యార్డ్ లా మారిందని మొరపెట్టుకుంటున్నా పత్రికల్లో కథనాలు వచ్చినా పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా నడక సాదకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగర



పాలక సంస్థ వారు పెవిలియన్ గ్రౌండ్ పై దృష్టి సారించి తక్షణం శుభ్రం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, కొండమీద వెంకట్, గంగవరపు వీరభద్రం, మేడికల్ వెంకట్, పాటి. శ్రీనివాస్ తదితరులు పెవిలియన్ గ్రౌండ్ శుభ్రతపై నగర పాలక సంస్థ నిర్లక్ష్యాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి

-మరణించిన వారి కుటుంబాలకు 10వేలు ఆర్థిక సహాయం
-నాయకుల చేత కుటుంబాలకు అందజేత



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండల పరిధిలోని సుర్ధపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన దుంపటి జయమ్మ,గడుపుడి హనుమంతరావు బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని నాయకులు చేత అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,నాయకులు బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,ఎడవెల్లి నాగరాజు,ఎడవెల్లి సైదులు, అంజయ్య, వెంకటేశ్వర్లు,కడియాల శ్రీనివాసరావు,గరిడేపల్లి రామారావు, బండార ంపల్లి వెంకటేశ్వరరావు,షేక్ లాల్ మియా,పచ్చిపాల రవి,లంజపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో రెస్క్యూ టీం...రిస్క్ కు సిద్ధం



వైరా టౌన్(సూర్య న్యూస్):-
వర్షాకాలం దృష్ట్యా,వరదలు విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా రెస్క్యూ సేవలు అందించేందుకు మున్సిపాలిటీ సిద్ధమైంది. అందుకు సంబంధించి పదిమందితో కూడిన రెస్క్యూ టీంకు కమిషనర్ వేణు కిట్లను పంపిణీ చేశారు. వానాకాలంలో నాలుగో వార్డ్ రాజీవ్ నగర్,9వ వార్డు ఇందిరమ్మ కాలనీ,16వ వార్డు డబుల్ బెడ్ రూమ్ ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వరదల సమయాల్లో వారిని రక్షించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, రెస్క్యూటిమ్ నిత్యం అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

# నరసింహపురం ,కాచవరం లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన

- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల పరిధిలోని నరసింహపురం కాచవరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మంగళవారం భూమి పూజ కార్యక్రమని. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ కమిటీతో కలిసి నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఏర్పాటు చేయటం గొప్ప విశేషమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి మరువలేనిదని బండారు నరసింహారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు తల్లపురెడ్డి.నాగిరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, మండల నాయకులు శీలం వెంకటరామిరెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకట అప్పారెడ్డి, గ్రామ సెక్రెటరీలు, లబ్ధిదారులు,తదితరులు అన్నారు.

## విద్య, దృఢ సంకల్పం, వినయమే విద్యార్థుల ఉన్నతికి మూలం

### పూర్వ తానా అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - విద్యార్థులు జీవితంలో రాణించాలంటే విద్య, దృఢ సంకల్పం, వినయ గుణాలే మూలం అని తానా పూర్వ అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్ అన్నారు. భద్రాచలంలోని రాజుపేటలో మోడల్ స్కూల్ "ప్లే పార్క్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై అంతర్జాతీయంగా వస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాలలోని మార్పులను సశాస్త్రీయంగా అధ్యయనం చేసి మానవాళి అభివృద్ధికి యువత కృషి చేయాలని,ఏదైనా సాధించాలంటే దృఢ సంకల్పం అవసరమని దానికి క్రికెటర్ యశస్వి జైస్వాల్ ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నా రు ఎదిగిన కొద్ది ఒదిగి ఉండే లక్షణమే సంపూర్ణ వికాసానికి దారితీస్తుందని అన్నారు.తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సత్యం, ధర్మం, న్యాయం మార్గాలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, కవి చిగురుమల్ల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ ఉషారాణి, దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య, శ్యామ్, ప్రభాకర్, లక్ష్మీ, లీలావతి, సిద్ధులు,మాధవరెడ్డి, అశోక్, లలితతో పాటు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నుండి పట్టణ ప్రజలను రక్షించండి

### గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన పట్టణ ప్రజలు..



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో ఉన్న సుమారు 4 వేల వీధి కుక్కల నుండి ప్రజలను రక్షించాలంటూ భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కి మంగళవారం పట్టణ ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని ఏ వీధిలో చూసిన సుమారు 15 నుండి 20, 30 కుక్కలు సంచరిస్తూ రహదారి మీదుగా వచ్చిపోయే ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం పట్టణంలోని ఓ విద్యార్థినిపై దాడి చేసి గాయపరిచాయి. సోమవారం ఒక్కరోజే ఆరుగురు పై విధి కుక్కలు దాడి చేసిన ఘటన ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. గడిచిన 30 రోజుల్లో సుమారు 170 మంది పై కుక్కలు దాడి చేసినట్లు తెలుస్తుంది. తక్షణమే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు మొదలు పెట్టి, పిల్లలను, వృద్ధులను కాపాడాలన్నారు.

## సీజనల్ వ్యాధులు.. జర పైలం..!

### గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యం

### పట్టించుకోని సంబంధిత అధికారులు

### నిర్లక్ష్య ధోరణిలో అధికారుల పాలన



ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - వానాకాలం వచ్చిందంటే చాలు.. సీజనల్ వ్యాధులు వెంటాడుతూనే ఉంటాయి.. గ్రామాల్లో పరిసరాలను, ఇంటి ఆవరణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లేదంటే దోమలు వ్యాప్తి పెరిగి స్వర విహారం చేస్తాయి. డెంగి మలేరియా వ్యాధులు సంభవిస్తాయి. జ్వరాన బారిన పడకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు ఉపయోగించాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. బయట దొరికే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ పూర్తిగా మానేయాలని జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యం పొందాలని వైద్యులు తెలుపుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని వేడి వేడి ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వానకాలం రాకతోనే అనేక రకాల సీజనల్ వ్యాధులు చుట్టుముడుతాయి. గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యం పరిస్థితి. గ్రామంలో అధికారులు పారిశుద్ధ్యం విషయంలో నామమాత్రం ఇటీవల కురిసిన వర్షాలకు వ్యాధులు ప్రభలే పరిస్థితి. లోపించిన పారిశుధ్యం, కలుషిత నీటి వాడకం, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కల చెత్తచెదారం, మురుగు నిలువతో దోమలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ప్రజలు దోమ కాటు గురై వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం,రూ 20 వేలు పింఛన్ మంజూరు చేయాలి

### ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులను గుర్తించి వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు నెలకు రూ 20 వేలు పింఛన్ ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించాలని .సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యమకారులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు నిరుద్యోగ యువకులు తమ విలువైన ప్రాణాలను సైతం త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే సాధించుకున్న రాష్ట్రంలో కనీసం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది తమ జీవనాధారాన్ని కోల్పోయి ఆకలితో అలమటిస్తుంటే ఆనాటి ప్రభుత్వం కనీసం విద్యార్థులకు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా ఉద్యమకారులను అవహేళన చేసి కించపరిచి ఉద్యమ ద్రోహులకు చట్టసభల్లో అవకాశాలు కల్పించి మంత్రులను చేశారు కానీ ఉద్యమకారులకు కనీస సౌకర్యాలను కల్పించకుండా నియంతృత్వంగా వ్యవహరించి అనేక అక్రమ కేసులు బనాయించారు ఆ కారణంగా ఎంతో మంది నిరుద్యోగులు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ఈనాడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు నెలకు రూ 20వేలు పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఉద్యమకారుల హామీని ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి నాయకులు కాకర్ల రామారావు, మేడేపల్లి రాజేష్, మరి మధుసూదన్ రెడ్డి, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలి

### భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్



భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) - గొర్రెలు,మేకలు,కోళ్ల పెంపకం వంటి సబ్సిడీ పథకాలు పై గిరిజన గ్రామాలలో గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని, ఐటీడీఏ పిఓ బి, రాహుల్ అన్నారు.ఆదివాసి మారుమూల గిరిజన ప్రాంతాలలో పోడు భూమి పట్టా కలిగి సేద్యం చేస్తున్న గిరిజన రైతులకు ప్రధానమంత్రి జన జాతీయ గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం కింద 90 శాతం సబ్సిడీతో గొర్రెలు,మేకలు, కోళ్ల పెంపకం వంటి సబ్సిడీ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ పిఓ సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం భద్రాచలం డివిజన్ పరిధిలోని పశుసంవర్ధక శాఖ అధికారులతో గిరిజన గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ ద్వారా పోడు పట్టాలు పంపిణీ చేసిన గిరిజన రైతులకు ప్రధానమంత్రి జనజాతి గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి సబ్సిడీ పథకాల యూనిట్లు గిరిజన రైతులు పొందే విధంగా గిరిజన గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేసి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించే విధంగా సంబంధిత పశుసంవర్ధకశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మార్గదర్శకాల ప్రకారము పోడుపట్టాలకలిగిన గిరిజన రైతులను గిరిజన కుటుంబాలలో లబ్ధిదారులను ఎంపిక చేసి వారు ఎంచుకున్న పథకాలను అందజేసి వారి జీవనోపాధికి, ఆదాయ అభివృద్ధికి, ఆదివాసి రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచి స్వయం ఉపాధి పథకాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.పోడు పట్టా కలిగిన గిరిజన రైతులు మీ పరిధిలోని సంబంధిత ఎంపీడీవోలను సంప్రదించి ప్రధానమంత్రి జన జాతీయ గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం నకు సంబంధించిన వివరాలు తెలుసుకొని మీ అభిరుచిని బట్టి మీకు కావలసిన పథకాలను ఎంపిక చేసుకొని దరఖాస్తుల సమర్పించాలని ఆయన సూచించారు.సంబంధిత ఎంపీడీవోలు గ్రామ పంచాయతీ సెక్రెటరీలు గిరిజన గ్రామాలలో ముమ్మరంగా దండోరా (టముకు) ద్వారా ప్రచారం నిర్వహించి పోడుపట్టాలగలిగిన గిరిజన రైతులను సబ్సిడీ ద్వారా లభించే ఈ పథకాల కొరకు అత్యధికంగా దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏడి రవీంద్రనాథ్ ఠాగూర్, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలకు చెందిన పశు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహా గర్జన సన్నాహక సదస్సును జయప్రదం చేయండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 24వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని విహెచ్‌పిఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం దేపంగి రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి వికలాంగులు,చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని,ఈ సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర నాగేశ్వరరావు, కొండ్రు లక్ష్మీనారాయణ, కొప్పుల బాబు, సమ్మయ్య, ముత్తయ్య, కన్నయ్య, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు



ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని తునికి బండల నుంచి రాయిలంక వెళ్లే దారిలో కల్వర్టు వద్ద ఓ పక్క పోసిన మట్టి కొట్టుకుపోయి రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి వెంట రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం, పాదచారులు ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు. అదుపు తప్పితే పెను ప్రమాదం తప్పదు. రహదారి నిర్మాణంలో గుత్తేదారి చేతివాటం నాణ్యత లోపం కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది. ఇప్పటికైనా ఆర్అండ్ బి శాఖ అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టండి



**కోపరేటివ్ సొసైటీల ద్వారా యూరియాను రైతులకు అందించాలి**

**అధిక రేట్లకు యూరియా అమ్ముతున్న ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు నిఘా పెట్టాలి**

**రైతులకు సరిపడా యూరియా అందించకుంటే పోరాటం తప్పదు**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం**

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు మొదలై రోజులు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సొసైటీల ద్వారా ఎకరాకు ఒక బస్తాలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్న దుస్థితి నెలకుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి సొసైటీల ద్వారా ప్రతి రైతుకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది పురుగు మందుల దుకాణదారులు తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు యూరియాను అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారని, అధిక రేట్లకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్న దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. జిల్లా రైతాంగానికి సరిపడా యూరియా అందించకుంటే జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట రూపకల్పన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఇరుకులపట్టి సుధాకర్, పద్మజ, శ్రీను, వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాసర్ల రామారావు, బీవీ సత్యనారాయణ, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మత్తు పానీయాల్లో యువతను ప్రేరేపిస్తున్నాయి




**నిరుద్యోగ భృతి ఇవ్వాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి అజయ్**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** యువజలను ప్రాధమ్యంతో ఈ దేశ జాతీయోత్పత్తిని పెంచి,సగౌరవంగా నిలబెట్టాల్సిన స్థితిలో గంజాయి,డ్రగ్స్,మత్తు పానీయాలల్లో యువతను ప్రభుత్వాలు ప్రేరేపిస్తున్నాయి అని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మంగళవారం పాల్వంచ మండల కేంద్రంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిశీల యువజన సంఘం జనరల్ కౌన్సిలింగ్ సభ లో ఆయన అన్నారు. ఈ జనరల్ కౌన్సిలింగ్ సభకు అధ్యక్షులుగా ధారావత్ దేవా, పూనెం మంగయ్య అధ్యక్షత వహించారు సంఘం జెండా ఆవిష్కరణ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధారావతి దేవ ఎగరవేయడం జరిగింది. అనంతరం సభ ప్రారంభంలో అమరవీరుల సంతాప సభ తీర్మానం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వి అజయ్ మాట్లాడుతూ.సమాజ మార్పులో,అభివృద్ధిలో అగ్రభాగాన నిలబడే యువతను ఈ దేశ పాలక వర్గలు విస్మరిస్తున్నాయి అని యువతను పాపన,నవ జీవన,బృందావన నిర్మాతలుగా మాలచాల్సిన ప్రభుత్వాలు నిరుద్యోగ యువకులుగా నిలబెడుతున్నాయని.దేశ జనాభాలో 40 శాతానికి పైగా యువతి,యువకులు ప్రాబల్యం కలిగి ఉండి కూడా ఆకలి సూచీ పట్టికలో అగ్ర భాగాన ఉన్నాం.నిద్రలేస్తూనే దేశభక్తి రసాల్ని పిండే పాలకులు,యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.ప్రతి ఎన్నిక సందర్భాలలో ఉచిత వాగ్దానాలు,ప్రగల్భాలూ పలుకుతూ పబ్బం గడుపుతున్నారు.కానీ నిజమైన ఆచరణ,ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం కనీస స్పృహ లేదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్స్ లలో డాక్టర్స్,మందులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని.ప్రైవేట్,కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని యువకులకు గ్రంధాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సంఘ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, కోర్సా రామకృష్ణ, మాట్లాడుతూ.యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా,ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది.యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని,పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జనరల్ కౌన్సిలింగ్లో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా పూనమ్ మంగయ్య, కొరసా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సనప కుమార్, సహాయ కార్యదర్శిగా ఏనుగుల సతీష్, కోశాధికారిగా కుంజా అర్జున్, కమిటీ సభ్యులు బాడిషా లక్ష్మణరావు, మూషిక లక్ష్మణ్ ఏనుగుల శాంతారావు వల్లోజీ చంద్రశేఖర్, బానోత్ జగదీష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పాల్వంచ డివిజన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,పార్టీ అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,జాటోత్ కృష్ణ , కల్లూరి కిషోర్ యువతను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సభకు జిల్లా యువత పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 26, 27న అశ్వరావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఈనెల 26. 27వ తేదీల్లో అశ్వరావుపేటలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఐ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన అశ్వరావుపేటలో జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని, మహాసభలో భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన, జిల్లా అభివృద్ధి సాధన, రానున్న ముందు రోజుల్లో కార్యాచరణను నిర్ణయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అయిత శ్రీరాములు, ఎజ్జు భాస్కర్, గూగులోత్ శ్రీను, కర్లపూడి సుందర్ పాల్, జి సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య రెసిడెన్సియల్ పాఠశాలలో వైద్య శిబిరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని బద్దుతండ గ్రామంలో ఉన్న ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ లో సులానగర్ ప్రాథమిక వైద్యశాల సిబ్బంది మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాఠశాలలోని 108 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు దాన్ని దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కందుల దినేష్, ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ధరణి, స్వప్న, భవాని, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతుల పక్షాన పోరాటాలు నిర్వహించిన యోధుడు విఎస్ అచ్చితానందన్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రముఖ మార్క్సిస్టు యోధుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్చితానందన్ సంతాప సభ కే సత్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ వి ఎస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదరికంలో పుట్టి సమాజ సేవ కోసం కార్మిక నాయకుడిగా భూస్వాములను ఎదిరించి వ్యవసాయ కూలీల పక్షాన పేద రైతుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించిన మహా పోరాట యోధుడని కొనియాడారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కేరళ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా కేరళ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని సిపిఎం పార్టీ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన వి ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పార్టీకి ఎనలేని సేవ చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి పీ తులసిరామ్, కార్యదర్శివర్గ సభ్యులు వి సత్యవాణి, టౌన్ కమిటీ సభ్యులు బి మాధవి, సులోచన, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, బాస నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు యూరియా, ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలి : ఏఐయుకెఎస్






ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**తహాశీల్దార్ టి శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేత**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియా,ఇతర ఎరువులను సబ్సిడిపై అందివ్వాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్)మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మండల తహాశీల్దార్ శ్రీనివాస్ కు రైతు సంఘం ప్రతినిధులు వివరించారు.ధర్నాను ఉద్దేశించి అఖిల భారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సాగుచేస్తున్న పంటలకు సరిపడ యూరీయా, ఇతర ఎరువులను రైతులకు అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాటలు ప్రకటనలకే పరిమితమైయ్యాయని, ఆచరణకు నోచుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు సహకార సంఘం ద్వారా అందిస్తున్న యూరియా అరకోరగా ఉందని,రైతుల పంటలకు సరిపడా యూరియా ఎరువు అందడం లేదని తెలిపారు. దళారులు ఎరువుల కొరత సృష్టించి అక్రమ నిలవలు ఉంచి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని తహాశీల్దార్ కు వివరించారు.దళారీ వ్యవస్థను అరికట్టాలని, ప్రభుత్వమే రైతులకు ఎరువులను, వ్యవసాయ ఉపకరణాలను సబ్సిడీపై అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహాశీల్దార్ కు సమస్యలతొ కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు లింగాల వీరభద్రం, మండల కార్యదర్శి తోటకూరి నరేష్,డివిజన్ ఉపాధ్యక్షులు బైరు వెంకటేశ్వర్లు, నాయకులు జి లింగ, సూర్య, ఎన్ కళ్యాణ్, మల్కం వెంకటేశ్వర్లు, గిరిజన నాయకులు లకావత నాగేశ్వరావు, బానోతు దుర్గాప్రసాద్, శివకుమార్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగి ప్రవహిస్తున్న పుణ్యపువాగు

**జిల్లా కేంద్రానికి రాకపోకలు బంద్**

**పుణ్యపు వాగు కల్వర్టుకి హై లెవెల్ వంతెన నిర్మించాలి**



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం భారీ వర్షం కురిసింది. దాంతో జల్లేరు, ఏడుమెలకల, కిన్నెరసాని పుణ్యపువాగులు ఉప్పొంగి ప్రవహించాయి. వాహనదారులు ఆర్టీసీ బస్సు సైతం ప్రయాణికులు బస్సులో గంటల తరబడి వేచి ఉన్నారు. రాయిగూడెం, కర్నెగూడెం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి.

# పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపండి

**నోటీసులు అందజేసిన పంచాయతీ అధికారులు**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో పెట్రోల్ బంకు నిర్మాణానికి ఆర్టీసీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతో ఆగ్రహించిన స్థానికులు పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపాలంటూ మంగళవారం పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ క్రమంలోనే బంకు నిర్మాణానికి అనుమతులు లేకుండా పనులు ప్రారంభించిన సంబంధిత ఆర్టీసీ అధికారులకు పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపాలంటూ నోటీసులు అందించారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా కట్టడాలను నిర్మించడం సరికాదని అన్నారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపండి





**పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందించిన స్థానికులు..**

**గ్రామ సభలు నిర్వహించకుండా అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించిన స్థానికులు..**

**నిర్మాణానికి అనుమతులు లేవని తెలిపిన పంచాయతీ కార్యదర్శి..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** గత 30 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యం కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టి అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జలగం ప్రసాదరావు ప్రారంభించిన బస్టాండ్ నాటి నుండి నేటి వరకు ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో బస్టాండ్ ను ఎటువంటి అభివృద్ధి చేయక కనీసం బస్సుల సర్వీసులు కూడా సక్రమంగా నిర్వర్తించకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా... యాచకుల పాలయ్యింది. స్థానికులు ఎప్పటికప్పుడు సంబంధిత ఆర్టీసీ అధికారులకు సమస్యను విన్నవించుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో రోజురోజుకీ బస్టాండ్ పరిస్థితి దుర్భారంగా మారింది. ఇదిలా ఉంటే.. సత్తుపల్లి నుండి అశ్వరావుపేట వరకు వెళ్లే బస్ సర్వీసులను దమ్మపేట బస్టాండ్ లోనికి వచ్చేలా చొరవ చూపాలని స్థానికులు ఆర్టీసీ అధికారులను పలుమార్లు కోరినప్పటికీ మందలపల్లి నుండి దమ్మపేట రెండు కిలోమీటర్లు బస్సు లోపలికి వస్తే ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని ఎప్పటికప్పుడు అధికారులు బస్ సర్వీసులు నడపకుండా తప్పించుకునే ప్రయత్నం చేసి దమ్మపేట బస్టాండ్ శిధిలావస్థకు చేరేలా అన్ని విధాలా కారకులైన అధికారులు నేడు బస్టాండ్ ను అభివృద్ధి చేసే దిశలో బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇస్తున్నామంటూ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న షాపులను లీజు అగ్రిమెంట్ సమయం ఉన్నప్పటికీ పోలీస్ ప్రొటెక్షన్ తో షాపులను ఖాళీ చేయించి పెట్రోల్ బంక్ నిర్మాణానికి గుత్తేదారుకు లీజుకు ఇచ్చి బస్టాండ్ లోకి అరకొర వచ్చే బస్సులను రానివ్వకుండా బస్టాండ్ లో అడ్డుగా పెట్రోల్ బంక్ నిర్మాణం ప్రారంభించారు. దీనికి ఆగ్రహించిన స్థానికులు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో స్వయంగా ఆయనే బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని పరిశీలించి బస్టాండ్ కి అడ్డుగా చేపడుతున్న పెట్రోల్ బంకు నిర్మాణాన్ని



ఆపేయాలని అధికారులకు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ను కాపాడుకోవాలనే ఉద్దేశంతో స్థానికులు ఎప్పటికప్పుడు బస్టాండ్ పై నజర్ ఉంచుతూ గత కొన్ని రోజులుగా ఆర్టీసీ అధికారులను బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని విరమించుకోవాలని తెలుపుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే స్థానికుల అభ్యర్థనను పట్టించుకోకుండా పోలీస్ ప్రొటెక్షన్ తో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అధికారులు మరలా శ్రీకారం చుట్టడంతో స్థానికుల మనోభావాలు దెబ్బ తినేలా అధికారుల తీరును తప్పుబడుతూ అసలు బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ మంగళవారం స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డిని కలిసి బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్థానికులకు తెలపకుండా గ్రామ సభలు నిర్వహించకుండా బంకు నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ స్థానికులు అయినను ప్రశ్నించారు.

**పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదు..**

**పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి**

బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానికులు గ్రామపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేయడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి పెట్రోల్ బంకు నిర్మాణానికి ఎన్ఓసి ఇచ్చిన మాట వాస్తవం అని నిర్మాణానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన స్థానికులకు తెలిపారు పెట్రోల్ బంక్ నిర్మాణం చేపడుతున్నట్లు కనీసం పంచాయతీ అధికారులకు సమాచారం కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు.

# శుభ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నేత లేళ్ల వెంకటరెడ్డి





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు గ్రామానికి చెందిన మంద నరేష్ వజ్రమ్మ దంపతుల కుమార్తె శ్రావ్య ఓణి అలంకరణ మహోత్సవ వేడుకను మంగళవారం స్థానిక ఆర్ కె ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి శ్రావ్య ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, నాయకులు పోతురాజు నాగరాజు,మంద సురేష్,నరసింహారావు, మాస్, మిరియాల ఫ్రాన్సిస్, నారపోగు చిన్న నరసింహారావు, పోతురాజు రవి, సంతాపురపు ప్రవీణ్, మంద కృష్ణ, ఆర్ కె నాయుడు, మెంతుల కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెం రాజు పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏరియా జీఎం శాలెం రాజు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి జి.ఎం కు పూల బొకే,శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ జిఎం శతాధిక పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆ దేవుని కృపతో కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి ఉత్పాదలో ముందు వరుసలో నిలబెడతారని ఆకాంక్షించారు. రానున్న రోజులలో సేఫ్టీతో కూడిన ఉత్పత్తి తో కొత్తగూడెం ఏరియాని నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతారని కోరుకుంటూ ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీ సకినాలు సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, కల్వల శ్రీనివాస్, వై రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హమీద్, వెంకటస్వామి, గుత్తుల నవీన్, పృథ్వీరాజ్, వేణు, ప్రవీణ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి



కనీస వేతనం రూ 26 వేలకు తగ్గకుండా నిర్ణయించాలి

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేశారు.మంగళవారం కార్పొరేట్ లో పలు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసగించిందని, ప్రస్తుత ప్రభుత్వ వేతనాల పెంపు ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన సబ్ కమిటీ వేతనాల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెలలో కనీస వేతనాల సలహా మండలి చేసిన సిఫారసులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ చేసి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వేతనాల నిర్ణయం ప్రకటన చేయాలని,లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవరావు, రమణ, అప్పారావు, బాలాజీ, పద్మ, కృష్ణవేణి,స్వామి,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే 5మైన్‌లో ఐఎన్‌టీయూసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్





హాజరైన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 మైన్‌లో ఐఎన్‌టీయుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా అయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజ్మెంట్ ను డిమాండ్ చేసారు. గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలని, మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. పెర్క్స్ పై కార్మికుని జీతంలో కట్ చేస్తున్న ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేయాలని, కేజీఎం ఏరియాలో ఏర్పడ్డ అన్నిసర్ ఫేస్ డిజిగినేషన్ ఖాళీలను అదే ఏరియా ఉద్యోగులచే భర్తీ చేయాలని కోరారు. కేజీఎం ఏరియా లో పని చేస్తున్న ఉద్యోగుల పర్సనల్ రికార్డ్ లో కుటుంబ సభ్యుల డీటేయిల్స్ లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయుటకు స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జీఎం దృష్టికి తీసుకువచ్చారు. జీఎం వెంటనే స్పందించి ఉద్యోగుల పర్సనల్ రికార్డు లో లోపాలను సరిచేయుటకు పర్సనల్ డిపార్ట్మెంట్ వారికీ ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. అదేవిదంగా రక్షణ పరికరాల కొనుగోలు విషయంలో ఎల్ మైనస్ వన్ పద్ధతిని తీసివేయాలని మానేజ్మెంట్ ను డిమాండ్ చేసారు. పీవీకే 5మైన్‌లో బెల్ట్ మెటీరియల్స్, పంచింగ్ మెషిన్ లు, మ్యాన్ రైడింగ్ మెటీరియల్స్‌ను అన్యూవల్ ప్లాన్ లో పెట్టి ముందుగానే తెప్పించాలని, పీవీకే మైన్‌లో కార్మికులు పనిచేసే పని ప్రదేశాలలో వెంటిలేషన్, నీటి సమస్యను మైన్ మానేజ్మెంట్ వెంటనే పరిష్కరించాలని, తదితర కార్మిక సమస్యలను ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లి వారి ద్వారా మానేజ్మెంట్ తో మాట్లాడించి కార్మిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కమిటీ మెంబెర్ మల్లారపు కొమరయ్య,జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబెర్ టీ. నాగార్జున, మైన్స్ కమిటీ నుండి సీతారాములు, వై శంకర్, వల్లలా సాంబమూర్తి, వీరన్న, సేఫ్టీ కమిటీ నుండి కొమ్ము సాంబయ్య,శివ క్రిష్ణ, పిట్ కమిటీ నాయకులు రామ్మోహన్ రావు,ఎం. బాలు,హుస్సేన్, శివ, అఖిల్, రామస్వామి, తారాచంద్, ఎన్ శంకర్, వెంకటేశ్వర్లు, రోహిత్, అరుణ్, బాబురావు,గణేష్, రాజేష్, రాంబాబు, కిరణ్ రాజ్, వినయ్, ఎస్.రవి, మధుసూదన్, రమాకాంత్, జె. రవి. నామాల శ్రీనివాస్, లక్ష్మణ్, శివ, నాగేశ్వరావు,రంజిత్, రాజేష్ చారి, క్రిష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ఆశయం ఆచరణ కలగలిసిన విప్లవకారుడు అచ్యుతానందన్




సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

సిపిఎం నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ కు సిపిఎం జిల్లా కమిటి ఘన నివాళి

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** ఆశయం ఆచరణ కలగలిసిన విప్లవకారుడు అచ్యుతానందన్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో అమరజీవి వి ఎస్ అచ్చుతానందన్ సంతాప సభ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ అద్యక్షతన మంగళవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన వి.ఎస్ కమ్యూనిస్టు పార్టీ లో చేరి అనేక పోరాటాల కు నాయకత్వం వహించారని అన్నారు. అదే విధంగా సిపిఎం పార్టీ ఆవిర్భావ సభ్యుడి నుంచి కేరళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వరకు వి.ఎస్ ప్రజా జీవితం ఆదర్శనీయమని అన్నారు, కేరళ రాష్ట్రంలో ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడిని అన్నారు, కమ్యూనిస్ట్ ఉద్యమ శిఖరంలా ఆయన ఎదిగారని తెలిపారు. 17 సంవత్సరాల వయస్సులో కమ్యూనిస్ట్ పార్టీలో చేరి కృష్ణ పిళ్లై నాయకత్వంలో భూస్వాముల, పెట్టుబడిదారుల వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్నారని అన్నారు.1964లో కమ్యూనిస్ట్ పార్టీ విడిపోయినప్పుడు, 32 మంది స్థాపక సభ్యులలో ఒకరిగా ఉన్నారు. 1980,1991 మధ్య కేరళ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని,7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని 2006,2011 మధ్య కేరళ ముఖ్యమంత్రిగా, 2011,2016 వరకు ప్రతిపక్ష నేతగా పనిచేశారని అన్నారు ,ఎంత ఎదిగినా నిరాడంబరంగా జీవించారన్నారు,1970 లో పేదలకు భూమి దక్కేవరకు. భూ పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు ప్లాచిమాడా కోకా–కోలా ప్లాంట్ వ్యతిరేక పోరాటం, మూనార్ భూ ఆక్రమణలు, వెట్‌ల్యాండ్ పరిరక్షణ వంటి అంశాలపై సాహసోపేతంగా పోరాడారు . సామాజిక న్యాయం కోసం నర్సులు, ట్రాన్స్‌జెండర్ల హక్కుల కోసం, అక్రమ లాటరీ మాఫియా, సినిమా పైరసీ వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపారు.ముఖ్యమంత్రిగా టెక్నోపార్క్, వల్లర్పాడం టెర్మినల్ వంటి మౌలిక సదుపాయాలను ప్రారంభించారని ప్రభుత్వ విద్యాలయాలలో ఉచిత, ఓపెన్–సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను ప్రోత్సహించారు. రిచర్డ్ స్టాల్మన్ వంటి ప్రపంచ నాయకుల మద్దతును పొందారు. 2007లో శబరిమల దేవస్థానాన్ని దర్శించిన మొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు.8 దశాబ్దాల కమ్యూనిస్ట్ ఉద్యమానికి "ప్రజల నాయకుడు"గా గుర్తింపు పొందారని ప్రజల సమస్యలపై నిస్వార్థంగా పోరాడినందుకు "పోరాట శిఖరమయ్యారని ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కె.బ్రహ్మాచారి, కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు,అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా, కే శ్రీధర్ ఎస్ ఏ నబీ దొడ్డా రవి మర్మం చంద్రయ్య ఎలమంచి వంశీకృష్ణ వీర్ల రమేష్, భూక్యా రమేష్, ముదిగొండ రాంబాబు ,బి.చిరంజీవి, జి.పద్మ,సున్నం గంగ,చిలకమ్మ,యాసా నరేష్,గడ్డంస్వామి, కోబల్,, పిట్టల అర్జున్,కొండబొయిన వెంకటేశ్వర్లు,సత్రపల్లి సాంబ శివరావు,గద్దల శ్రీనివాస్,మోరంపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 23, జూలై, 2025

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్షత తగదు

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, అనేక సంవత్సరాల నుండి సింగరేణి లాభాల బాటలలో, అభివృద్ధి లో భాగస్వామ్యం వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయం చేయాలని వారికి జీతాలను వెంటనే పెంచి చిరకాల ఆకాంక్షను తీర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటూ, వారి ఆశలతో ,అస్తిత్వంతో ఆటలాడుకోవడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరంతరం సింగరేణి లాభాల లోనే ఉంటుందని అటువంటి లాభాల దిశగా నడుస్తున్న సింగరేణి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు వర్కర్ల జీతాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం పెంచుతామని పత్రికా ప్రకటనలకు, మీడియా ముందు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని వారు విమర్శించారు .ఇటువంటి పద్ధతులు మానుకోవాలని భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన కార్మికులకు తెలిపారు .ఈ పోరాటంలో కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు పప్పుల ప్రమోద్ గుగులోత్ సక్రం, మాతంగి రాజేష్ ,భాస్కర్ , సురేష్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.


# ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్, మోతే కృష్ణ ల ఏకగ్రీవ ఎన్నిక



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల జూలూరుపాడు మండలంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వాలి ఉల్లా ఖాద్రి, రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ నానబాల రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్ మరియు మోతే కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా తమకు ఈ బాధ్యతలు అప్పగించినందున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాలీ ఉల్లా ఖాద్రి, ధర్మేందర్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫాయుమ్ దాదా లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్కే ఖయ్యూం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రౌతు సురేష్, ఎస్ కె జావిద్, మజ్జిగ రణధీర్, ఎస్ కె రసూల్, బానోతు శ్రీను ఎన్నికయ్యారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

### టెండర్లు పిలిచే విధంగా చూడాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టియుసిఐ, ఆధ్వర్యంలో సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు వెంటనే పనులు కల్పించాలని మంగళవారం ఇల్లందు కోరం కనకయ్య ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కే ఓ సి, జెకె సివిల్, రైల్వే సైడింగ్, సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తగ్గించకుండా పాత టెండర్ ప్రకారమే పనులు కల్పించే విధంగా సింగరేణి ఉన్నత అధికారులతో మాట్లాడి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇల్లందు సోలార్ ప్లాంటులో 10 సంవత్సరాలు టెండరు నాలుగు సంవత్సరాలు అయ్యింది పనిచేయబట్టి. కేవలం కార్మికులందరినీ నైట్ షిఫ్ట్ చేయించాలనే కంపెనీ ఆలోచనను విరమించుకొని మూడు షిఫ్టు నడిచే విధంగా జిఎం తోటి మాట్లాడి ఈ విషయాన్ని పరిష్కరించి 30 మంది సోలార్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను, రామకృష్ణ, చొప్పరి శీను, రాజు ప్రేమ్ సింగ్ దల్ సింగ్, హమీద్ తదితరులుకార్మికుల కు టెండరు పిలిచిపాల్గొన్నారు.